విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కష్టపడాలి

విశాలాంధ్ర- వీరవాసరం: విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ కష్టపడాలని, దానివల్ల మనకు, మన పాఠశాలకు మంచి పేరు, ప్రతిష్టలు వస్తాయని ఉప విద్యాశాఖాధికారి ఎన్. రమేష్ అన్నారు. మండలంలోని రాయకుదురు హైస్కూల్ ను బుధవారం ఆయన వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం ఉపాధ్యాయుల బోధనా విధానాలను వారి వారి తరగతులలో పరిశీలించి కొన్ని సూచనలు చేసారు. వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులతో పిరమిడ్, స్పెషల్ ఫ్లవర్ మాస్ డ్రిల్, విద్యార్థినులు ప్రదర్శించిన జానపద గేయాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జె. శ్రీనివాసరావు, కిషోర్ కుమార్, విషయ నిపుణులు తన్నేటి నరసింహారావు, ఎస్.ఎస్.ఎస్.రాజు, హైమావతి, గిరిజా రమాదేవి, గంగామహేష్ తదితరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలు

అంగన్వాడీ వర్కర్స్‌కు వేతనాలు పెంచాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - కామవరపుకోట: అంగన్వాడి వర్కర్స్ వేతనాలు పెంచాలని వారు చేస్తున్న ఆందోళనకు రాజకీయాలకతీతంగా అందరూ సహకరించాలని ఏఐటీయూసీ చింతలపూడి ఏరియా గౌరవ అధ్యక్షుడు టీవీఎస్ రాజు, వివిధ పార్టీల నేతలకు గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అంగన్వాడి కేంద్రానికి గర్భవతులు కూడా స్వాగతించి వారికి పోషక ఆహారంతో పాటు మందులు సరఫరా చేస్తూ సేవా దృక్పథంతో పనిచేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లను ఆదుకోవాలని బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటియుసి అనుబంధ కార్మిక సంఘాలు ఆ ధర్నాకు సంఘీభావం తెలియజేయాలని ఆయన కోరారు.

పల్స్‌పోలియోకు పటిష్ట ఏర్పాట్లు

విశాలాంధ్ర - ఏలూరు: జిల్లాలో ఈనెల 21 నుండి 23 వరకు జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో గురువారం పల్స్ పోలియో కార్యక్రమం ఏర్పాట్లపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 5 సంవత్సరాలలోపు 2 లక్షల 4 మంది చిన్నారులు ఉన్నారని, వీరిలో గ్రామీణ ప్రాంతంలో లక్షా 49 వేల 470 మంది, పట్టణ ప్రాంతాలలో 29 వేల 827 మంది, గిరిజన ప్రాంతాలలో 20 వేల 707 మంది చిన్నారులు ఉన్నారన్నారు. వారికి అవసరమైన వాక్సిన్ డోసులు సిద్ధం చేయాలన్నారు. ఈ నెల 21వతేదీన ప్రతి చిన్నారికి 1707 వ్యాక్సినేషన్ కేంద్రాలు, 72 మొబైల్ కేంద్రాలు ద్వారా పల్స్ పోలియో వాక్సిన్ అందించేలా పటిష్టమైన ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్టీసీ బస్సు స్టాండ్లు, రైల్వే స్టేషన్ల వద్ద కూడా పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటుచేసి పోలియో వాక్సిన్ వేయాలన్నారు. ఈ సందర్భంగా పల్స్‌పోలియోపై ముద్రించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో డిఎంహెచ్‌ఓ డాక్టర్ పి .జె. అమృతం, డిసిహెచ్ ఎస్ డాక్టర్ పాల్ సతీష్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ భీమేశ్వరరావు, డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ఐసిడిఎస్ పీడీ శారద, ఆర్టీసీ ఆర్ఎం షబ్నమ్, డెమో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సర్వీసులో ఉన్న టీచర్లను టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలి : ఎంపీ మహేష్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : సర్వీసులో ఉన్న టీచర్లందరూ ఉపాధ్యాయ అర్హత పరీక్షలో ఉత్తీర్ణులు కావాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నుంచి 2010 ఆగస్టు నాటికి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా గురువారం లోక్‌సభలో 377 నిబంధన కింద టీచర్ల సమస్యను ఏలూరు ఎంపీ లేవనెత్తారు. సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులందరూ రెండేళ్ల లోపు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) లో ఉత్తీర్ణులు కావాలని ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉపాధ్యాయుల్లో అనిశ్చిత వాతావరణం సృష్టించిందన్నారు. విద్యా హక్కు చట్టం నియమాలు రూపొందించబడినప్పుడు 2010వ ఏడాది ఆగస్టు 23వ తేదీకి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత నుండి మినహాయింపు ఇచ్చారనే విషయాన్ని ఎంపీ స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. 15 నుంచి 30 సంవత్సరాలుగా సర్వీసులో ఉండి పాఠశాల విద్యా వ్యవస్థకు వెన్నెముకగా మారిన ఉపాధ్యాయులకు ఇప్పుడు టెట్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలని చెప్పటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇదే సమయంలో ఉపాధ్యాయుల ప్రయోజనాలను కాపాడేందుకు సరైన చర్యలు తీసుకోవడానికి ఉపాధ్యాయ సంఘాలతో తక్షణం సమావేశాలు నిర్వహించాలని కూడా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

పవన్ చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటానికి ఏడువాడల పాలెం గ్రామస్తులు గురువారం పాలాభిషేకం చేశారు. మండలంలో గవరవరం గ్రామం నుండి వెంకయ్య పాలెం, కృష్ణం పాలెం, గంగన్నగూడెం, తిమ్మన కుంట, ఎర్రంపేట గ్రామాల మీదుగా ఉన్న పంచాయతీరాజ్ రోడ్డు రెండు దశాబ్దాలుగా అధ్వానంగా తయారవడంతో రహదారిని నిర్మించాలని గ్రామస్తులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గత నెలలో ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురం గ్రామానికి వచ్చిన సందర్భంలో ఏడు వాడల పాలెం గ్రామానికి చెందిన మహిళలు ఆయనను స్వయంగా కలుసుకొని మ ఊరికి రహదారి నిర్మించాలని వినతి పత్రాన్ని అందజేశారు. సకాలంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి గవరవరం గ్రామం నుండి తిమ్మన కుంట గ్రామం వరకు ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడంతో, ఏడు వాడల పాలెం గ్రామస్తులు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట రవి చేతుల మీదుగా కేక్ కటింగ్ నిర్వహించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట రవి, ప్రగడ రమేష్, సిరి బత్తుల హనుమంతు, వరికుటి రాజు, లక్ష్మణరావు, కొయ్యల నాగు, సుజాత, శిరీష, వరలక్ష్మి, తయారు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలపై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-తణుకు : వేల్పూరు జిల్లా పరిషత్ హైస్కూలు లో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో " అంబేద్కర్ స్ఫూర్తి- రాజ్యాంగ విలువలు" అంశం పై నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతి ప్రదానం సభ హైస్కూలు హెడ్ మాస్టర్ డాక్టర్ జి. రాధాకృష్ణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిలుకూరి కరుణాకర చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యాంగ ప్రచార వేదిక కన్వీనర్ డి వి వి యస్ వర్మ మాట్లాడుతూ దేశాన్ని నడిపిస్తున్న రాజ్యాంగ పీఠికలోని విలువలను వివరించారు. అసోసియేషన్ కార్యదర్శి స్వాలిషా, కోశాధికారి అర్జి భాస్కరరావు, సభ్యులు ఆకుల వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు తాతపూడి మారుతీరావు, సభ్యులు ఆకెళ్ళ సుబ్రహ్మణ్యం , పాతూరి శివన్నారాయణ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో పీఠిక పఠనం చేయించారు. వ్యాసరచన పోటీలో విజేతలైన సిహెచ్ ధనుష్క, ఎన్. లక్ష్మి శ్రీ దుర్గ,కె. విశ్వనాథ్ విజ్ఞాన్, వి.గీతికలను అభినందించారు.

ఉపాధ్యాయ క్రికెట్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర- నూజివీడు టౌన్: నూజివీడు డివిజన్ స్థాయి పురుషుల ఉపాధ్యాయ క్రికెట్ పోటీలను గురువారం మండలంలోని అన్నవరం ప్లే గ్రౌండ్స్ లో మండల విద్యాశాఖ అధికారి1 దేవ వరప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి 2 జమలయ్య ప్రారంభించగా, క్రికెట్ కోర్టును ఎస్ఆర్ఆర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని పుష్పలత ప్రారంభించారు. తొలి పోటీ నూజివీడు, ముసునూరు జట్ల మధ్య జరిగింది. నూజివీడు జట్టు టాస్ గెలుచుకుని బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ వాకా నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు రవీంద్ర, సుకుమార్, అలీ ఖాన్, ప్రభాకర్, సుగుణరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: వివిధ శాఖల్లో పురోగతిలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో గురువారం ఏపీ ఈడబ్ల్యూఐడిసి, సమగ్ర శిక్ష, పంచాయతీరాజ్, పబ్లిక్ హెల్త్ శాఖల ఇంజనీరింగ్ విభాగాల పర్యవేక్షణలో పీఎం శ్రీ వర్క్స్, మనబడి మన భవిష్యత్తు ఫేజ్ వన్ అండ్ టు, జల జీవన్ మిషన్ పనులు, జిల్లాలోని భీమవరం, నరసాపురం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం, తణుకు మున్సిపాలిటీలు, ఆకివీడు నగర పంచాయతీలలో చేపట్టిన, చేపట్టవలసిన పనుల పురోగతిపై కలెక్టర్ చదలవాడ జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనబడి మన భవిష్యత్తు ఫేజ్ వన్ క్రింద 430 పనులను రూ.14.17 కోట్ల వ్యయంతో చేపట్టి నూరు శాతం పూర్తి చేసినట్టు తెలిపారు. ఫేజ్ టు లో 1,076 పనులను రూ.56.17 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేసినట్టు పేర్కొన్నారు. జిల్లాలో 27 పీఎం శ్రీ పాఠశాలలు ఉన్నాయని, వీటిలో ఆరు పాఠశాలకు కెమిస్ట్రీ ల్యాబ్లు ఏర్పాటు, 21 పాఠశాలకు ప్లే గ్రౌండ్ ఏర్పాటు, ఏడు పాఠశాలకు కిచెన్ గార్డెన్ ఫెన్సింగ్ ఏర్పాటు, ఒక పాఠశాలలో పి ఎం సి

పేజ్ టు, ఆరు పాఠశాలకు రైన్ వాటర్ హార్వెస్టింగ్ పనులను, రెండు పాఠశాలలకు ర్యాంపు, హ్యాండ్ రైల్స్ ఏర్పాటు, ఆరు పాఠశాలలకు పీఎం శ్రీ పేజ్ 7 పనులను మొత్తం రూ.221.73 లక్షల అంచనా వ్యయంతో మంజూరు చేయడం జరిగిందన్నారు. వివిధ మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన, చేపట్టవలసిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

సమావేశంలో సమగ్ర శిక్ష ఏపీసి పి.శ్యామ్ సుందర్, పబ్లిక్ హెల్త్ ఈఈ విజయ్, జిల్లా ఆర్ అండ్ బి అధికారి శ్రీనివాసరావు, భీమవరం, నరసాపురం, పాలకొల్లు, ఆకువీడు, తాడేపల్లిగూడెం, తణుకు మున్సిపాలిటీల ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీరాజ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

విశాలాంధ్ర- తణుకు: మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ, సిఐటీయు ఆధ్వర్యంలో తణుకు మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్‌కు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కోనాల భీమారావు, సిఐటీయు జిల్లా కార్యదర్శి పివి ప్రతాప్ మాట్లాడుతూ పట్టణం విస్తీర్ణం పెరుగుతున్న దృష్ట్యా దానికి సరిపడా కార్మికులను నియమించాలని కోరారు. ప్రతి నెల ఏడవ తేదీ దాటకుండానే జీతాలు చెల్లించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్కర్స్ కు అవసరమైన పనిముట్లు సరఫరా చేయాలని కార్మికులకు అనుకూలంగా మస్తర్లు వేసే ప్రాంతం దగ్గర్లో ఉండేలా చూడాలని కోరారు. క్లాప్ డ్రైవర్లకు ప్రతి నెల జీతాలు చెల్లించాలని, జీవో 36 ప్రకారం 24,500 ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీసం వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఔదార్యం మరువలేనిది

విశాలాంధ్ర-టి.నరసాపురం: పూర్వ విద్యార్థుల ఔదార్యం మరువలేనిదని టి నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ఎల్ స్వామి తెలిపారు. స్థానిక పాఠశాలలో 2002-03 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన విరాజిత పురస్కారం నగదును అదే హైస్కూలు ప్లస్‌లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న మన్యం కావ్యాంజలికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని కావ్యాంజలికి నగదు పురస్కారం అందజేయడం అభినందనీ యం అన్నారు. ఆపదలో వున్న వారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వం అన్నారు. పూర్వ విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నానిపల్లి ఏసు బాబు, కామన వెంకటేశ్వరరావు, పూరేటి కృష్ణ, మాదంశెట్టి సురేష్, పుట్టాల రామకృష్ణ, పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్డెన్ సెర్చ్ తనిఖీలు

విశాలాంధ్ర-పోలవరం : పోలవరం మండలం దేవరగొంది పునరావాస కాలనీలో సిఐ బాల సురేష్‌బాబు ఆధ్వర్యంలో పోలవరం ఎస్ఐ పవన్ కుమార్ గురువారం కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేరనిరోధక చర్యలలో భాగంగా అపరిచిత వ్యక్తుల సంచారం పట్ల విచారణ, పరారీలో ఉన్న నేరస్తుల జాడ తెలుసుకునే నిమిత్తం మోటారు బైకుల దొంగతనం నేరాలు ఇతర ఇంటి నేరాలలో పోగొట్టుకున్న వస్తువుల ఆచూకీ కనుగొనేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. వీటిలో 24 ద్విచక్ర వాహనాలను పరిశీలించగా రెండు ద్విచక్ర వాహనాలకు సరైన కాగితాలు లేకపోవడంతో వాటిని సీజ్ చేసినట్లు ఎస్సై తెలియజేశారు. ఈ తనిఖీ లలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శుభదిన్ భోజనాలు పరిశీలన

విశాలాంధ్ర-దెందులూరు: ప్రభుత్వ పాఠశా లల బలోపేతానికి దాతల సహకారం ఎంతైనా అవసరమని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో బాగా చదివి ఉత్తీర్ణత శాతాన్ని పెంచుకోవాలని ఏలూరు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ అన్నారు. గురువారం దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుభదిన్ కార్యక్రమంలో భాగంగా హై స్కూల్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచనలు, ఆదేశాలతో మంచి మాంసాహార భోజనం బిర్యాని పెరుగన్నం ను దెందులూరు గ్రామానికి చెందిన రైతు సంఘం నేత, గ్రామ ప్రముఖులు వీరమాచినేని శివాజీ విద్యార్థులకు భోజన ఏర్పాటు చేశారు. అనంతరం దాత శివాజీని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ అభినందించారు. అనంతరం దెందులూరు గ్రామ ప్రముఖులు దాత వీరమాచినేని శివాజీ విద్యార్థుల సౌకర్యార్థం శివాజీ సొంత డబ్బుతో కొనుగోలు చేసిన వాలీబాల్ కిట్ ను హెచ్ఎం వల్లపట్ల విజయకుమార్, జిల్లా విద్యాశాఖ అధికారితో కలిసి అందజేశారు.



పల్స్ పోలియో విజయవంతం చేయండి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: జిల్లాలో డిసెంబర్ 21 ఆదివారం నిర్వ హించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, 0-5 సంవత్సరాల వయసు గల ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు అందించాలని, పల్స్ పోలియో కార్యక్రమం పై గ్రామ, మండల, డివిజనల్, మున్సిపల్, జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీలు నిర్వహించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం కలెక్టరేట్ పీజీ ఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా పల్స్‌పోలియో టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డిసెంబర్ 21 ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో 0-5 సంవత్సరాల వయసు గల 1,87,204 పిల్లలకు పోలియో చుక్కలు వేయవలసి ఉందన్నారు. 1,315 పోలియో బూత్‌లను ఏర్పాటు చేశామని, ఈ కార్యక్రమ నిర్వహణకు 5,520 మంది ఉద్యోగులకు విధులు కేటాయించామన్నారు. సమావేశంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ గీతా భాయ్, ఐ సి డి ఎస్ పి డి. శ్రీలక్ష్మి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ దేవ సదాలక్ష్మి, సి హెచ్ ఎస్ పి.సూర్యనారాయణ, డి ఆర్ డి ఏ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, డిపిఓ ఎం రామనాథరెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వి.ప్రసాద్, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

షీ టీమ్‌తో శక్తి యాప్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం :జంగారెడ్డిగూడెం సి ఎస్ టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. ప్రసాద్ బాబు అధ్యక్షతన కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ మరియు ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో షీ టీంతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జంగారెడ్డిగూడెం పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వీర ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు సేవించటం వాటిని అమ్మటం నేరమన్నారు. ఫోక్సో చట్టం గురించి ఫోక్సో చట్టం ద్వారా కేస్ ఫైల్ అయితే ఎదురయ్యే పరిణామాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.ఎస్. ప్రసాద్ బాబు మాట్లాడుతూ నేడు సినిమాలు విద్యార్థులను విపరీత ధోరణి వైపు వెళ్లేటట్టు చేస్తున్నాయని ఈ సినిమాల చేత ప్రభావితమైన విద్యార్థులు మత్తు పానీయాలను తీసుకుని అతివేగంగా వాహనాలు నడపడం ద్వారా ఎన్నో జీవితాలు నాశనం అవుతున్నాయి అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలు సేవించడం గాని వాటిని అమ్మేవారికి సహకరిస్తే కఠినంగా శిక్షించబడతారన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. మధు మాట్లాడుతూ మంచి సమాజం ఏర్పడాలి అంటే విద్యార్థులు దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ సిహెచ్.రమాదేవి, కళాశాల లీగల్ క్లబ్ కన్వీనర్ టీవీ రాంబాబు , అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర- జీలుగుమిల్లి : భవిష్యత్తులో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు క్రిమినల్ కేసుల్లో పాల్గొన్నా కఠిన చర్యలు తప్పవని రౌడీ షీటర్లను ఎస్సై విక్రాంత్ కుమార్ హెచ్చరించారు. గురువారం జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. వారి సత్ప్రవర్తన కోసం బైండోవర్ చేసి తహసీల్దారు కోర్టుకు పంపించారు. శాంతిభద్రతలు పరిరక్షణలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు . మండలంలోని అన్ని పాఠశాలలలో విద్యార్థులకు ఫోక్సో చట్టం, సైబర్ నేరాలు, శక్తి యాప్, డ్రగ్స్ చట్టాలపై మహిళా పోలీసులు వివరించాలని ఎస్సై తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న ముందుగా సమాచారం ఇవ్వాలని మహిళా పోలీసులకు సూచించారు.



ప్రతిభావంతులైన క్రికెట్ క్రీడాకారులకు శిక్షణ

ఆసక్తిగల క్రికెట్ క్రీడాకారులకు అందుబాటులో ఏఎన్ఎం క్రికెట్ అకాడమీ

విశాలాంధ్ర - లింగపాలెం: క్రికెట్లో ప్రతిభ ఉన్నా శిక్షణ ఇచ్చే కోచ్ లు అందుబాటులో లేక క్రికెట్ క్రీడపై ఆసక్తి ఉన్నప్పటికి వెలుగులోకి రాని క్రీడాకారుల కోసం ఏలూరులో ఏఎన్ఎం క్రికెట్ అకాడమీ అందుబాటులోకి వచ్చింది. ఇటీవల నెలకొల్పిన ఈ అకాడమీలో ఏలూరు ప్రాంత వాసులే కాకుండా పరిసర గ్రామీణ ప్రాంతాలలో క్రికెట్ పై ఆసక్తి ఉన్న క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారు. ఈ క్రికెట్ అకాడమీకి డిమాండ్ ఏర్పడింది. తమ పిల్లలకు క్రికెట్ నేర్పించడం కోసం అనేకమంది హైదరాబాద్, విశాఖపట్నం,బెంగళూరు తదితర పట్టణాలకు తరలి వెళ్లి పిల్లలకు కోచింగ్ ఇప్పిస్తున్నారు. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేకుండా ఏలూరులోనే అకాడమీ ఏర్పాటు చేశారు. ఈ అకాడమీలో ఐసీసీ లెవెల్-2లో సర్టిఫికెట్ పొందిన త్రిపురకు చెందిన అభిషేక్ శర్మ శిక్షణ ఇస్తున్నారు. 26ఏళ్ళ వయసులో ఐసీసీ లెవెల్-2లో ఇండియా స్థాయిలో కోచ్ గా పని చేస్తున్న ఏకైక క్రీడాకారుడుగా అభిషేక్ శర్మ గుర్తింపు పొందారు. క్రికెట్లో ప్రతిభ చూపిన కోచ్:2011 వరల్డ్ కప్ అనం తరం తాను సరదాగా క్రికెట్ ఆడటం మొదలు పెట్టానని కోచ్ అభిషేక శర్మ తెలిపాడు. ఆ తరువాత క్రికెట్ పై తనకు ఆసక్తి పెరిగిందని అన్నాడు. ఆ సమయంలో తాను శిక్షణ తీసుకునే స్థాయి లేదని స్వసక్తితో క్రికెట్ పై పట్టు సాధించానని అన్నాడు. త్రిపుర బీసీసీఐ క్రికెట్ క్లబ్ నుంచి అండర్-19తోపాటు, యుకే,సౌత్ ఆఫ్రికా, కెన్యాలో కౌంటి మ్యాచ్లు ఆడటం జరిగిందని వివరించాడు. త్రిపురలో జరిగిన టెస్ట్ మ్యాచ్లో 362 పరుగులు సాధించినట్లు తెలిపాడు. 2018లో తన తండ్రి మనోజ్ శర్మ ఆకస్మిక మరణం కృంగదీసిందని కుటుంబంలో అమ్మకు, చెల్లెళ్లకు తానే ఆధారం అవ్వడంతో కోచ్‌గా ప్రస్థానం ప్రారంభించానని తెలిపాడు." ఇన్యాలో కోచ్‌గా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపాడు.ఆ తరువాత ఏపీలో శిక్షణ ఇవ్వటం ప్రారంభించా నని అన్నాడు. ఈయన ప్రతిభను చూసి ఏలూరుకు చెందిన సుంకర బుజ్జి ఆర్థిక సాయంతో వనకూరి విజయ్ కుమార్ ప్రోద్బలంతో ఏలూరులో ఏఎన్ఎం అకాడమీ నెలకొల్పారు.ఈ అకాడమీలో ప్రస్తుతం 30 మందికి క్రికెట్ శిక్షణ ఇస్తున్నారు.ఈ సందర్భంగా కోచ్ అభిషేక శర్మ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రతిభ ఉన్న క్రికెట్ క్రీడాకారులు ఉన్నారని వీరికి శిక్షణ ఇస్తే మంచి ఫలితాలు సాధిస్తారని తెలిపారు. తాను ఇప్పటివరకు వివిధ అకాడమీలో ఇచ్చిన శిక్షణ వల్ల ముగ్గురు అంతర్జాతీయ స్థాయిలో, నలుగురు రాష్ట్రస్థాయిలో ఆరుగురు జిల్లా స్థాయిలో ఒకరు ఏపీఎల్‌లో, ఆంధ్ర క్రికెట్లో ఒక యువతి తమ ప్రతిభ చూపుతున్నారని వెల్లడించారు.క్రికెట్ పై ఆసక్తి ఉన్నవారందరికీ తమ అకాడమీ తరపున శిక్షణ ఇచ్చి వారిని ఉత్తమ క్రికెటర్లుగా తీర్చిదిద్దాలనేదే తన లక్ష్యమని పేర్కొన్నారు.

భూ సమస్యలపై రేపు సదస్సు

విశాలాంధ్ర - ఏలూరు: సీపీఐ శత వార్షికోత్సవాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేయంయు) ఆధ్వర్యంలో ఈనెల 13న ఏలూరులో రాష్ట్రంలో ఉన్న భూ సమస్య లపై భూ సదస్సు జరుగు తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు తెలిపారు. సదస్సు ఈ నెల 13వ తేదీ శనివారం ఉదయం 10:30 గంటలకు సీపీఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం పైన జరుగుతుందన్నారు. సదస్సుకు ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య,ప్రధాన వక్తగా దారి దీపం మాస పత్రిక చీఫ్ ఎడిటర్ డివివిఎస్ వర్మ హాజరవుతున్నట్లు తెలిపారు.ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్,రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ కోటేశ్వరరావు,ఆవుల శేఖర్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రావు,బి కే ఎం యు జాతీయ కార్యవర్గ సభ్యులు బి. కేశవరెడ్డి,సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, బి కే యం యు రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారని వెంకటేశ్వరరావు తెలిపారు. సదస్సుకు రాష్ట్రవ్యాప్తంగా 350 మంది వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తలు పాల్గొంటున్నారని బండి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

ఖాతాదారుల సహకారంతో ధర్మాజీగూడెం యూనియన్ బ్యాంకు అభివృద్ధి

విశాలాంధ్ర - లింగపాలెం : ధర్మాజీగూడెంలో ఏడాది క్రితం ప్రారంభించిన యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ ఖాతాదారుల సహకారంతో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తుందని బ్రాంచ్ మేనేజర్ రూపేంద్ర తెలిపారు. ఈబ్యాంకు వార్షికోత్సవంలో మేనేజర్ మాట్లాడుతూ గ్రామంలో పలు వాణిజ్య బ్యాంకులు ఉన్నప్పటికీ ఖాతాదారులు యూనియన్ బ్యాంకు పట్ల ఆదరణతో ఉండటంవల్ల బ్యాంకు అభివృద్ధిలో ఉందని అన్నారు. ఏడాది కాలంలో రూ.4.30 కోట్లు డిపాజిట్లు సేకరించామని, రూ.15 కోట్లు వివిధ రకాల రుణాలు ఇచ్చినట్టు తెలిపారు. ప్రభుత్వం ద్వారా లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా అందించే ప్రతి పథకాన్ని సక్రమంగా అందించటం జరుగుతుందని ఈ సందర్భంగా మేనేజర్ అన్నారు. ఎటువంటి హామీలు లేకుండా ఎడ్యుకేషన్‌కు రూ.20 లక్షలు, విదేశీ విద్య చదివేవారికి రూ.40లక్షలు రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. యూనియన్ బ్యాంకులో రుణాలు తీసుకునే వారికి తక్కువ వడ్డీ పడుతుందని అన్నారు. గృహాల నిర్మాణానికి అధిక మొత్తంలో రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. యూనియన్ బ్యాంకులో డ్వాక్రా మహిళలకు రుణాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని దీనికోసం సంబంధిత అధికారుల అనుమతి పొందే ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. బ్యాంకు స్థాపించి ఏడాది కాలంలో 1200 మంది ఖాతాదారులు నమోదు అయ్యారని వీరిలో 200 మందికి వివిధ రకాల రుణాలు ఇచ్చామని తెలిపారు. ఖాతాదారులైన గారపాటి బుజ్జియ్య,కన్నబాబు, క్రిసాలి ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ తాడేపల్లి కిరణ్,యూనియన్ బ్యాంక్ రిటైర్డ్ ఆఫీసర్ సుబ్బారావు బ్రాంచ్ చేస్తున్న సేవలను అభినందించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది యశ్వంత్,వెంకటేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఖాతాదారులకు బ్రాంచ్ తరపున గిఫ్టులు అందజేశారు.

అంగన్వాడీలకు 5జి ఫోన్లు

విశాలాంధ్ర - ఉంగుటూరు: గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు అంగన్వాడీలకు, సూపర్వైజర్లకు 5జి మొబైల్‌ను కూటమి ప్రభుత్వం అందజేసినట్టు ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు.భీమడోలు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని భీమడోలు, ఉంగుటూరు, నిడమర్రు, గణపవరం మండలాల్లో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలకు, సూపర్వైజర్లకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న 5+ మొబైల్ ఫోన్లను గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ధర్మరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత ప్రభుత్వం పంపిణీ చేసిన 4జి ఫోన్లు సరిగా పనిచేయకపోవడంతో, సేవల ప్రావీణ్యం తగ్గకుండా ఉండేలా 5జి నెట్‌వర్క్ ఫోన్లను అందించే కార్యక్రమాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో భీమడోలు ప్రాజెక్ట్ అధికారి ఎం.ఎస్. రాజశేఖర్, పర్యవేక్షకులు భాగ్యలక్ష్మి, నూర్జహాన్, రూపం, బ్లాక్ కోఆర్డినేటర్‌తో పాటు అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

విశాలాంధ్ర - లింగపాలెం: ఉపాధ్యాయులలో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగజేసేందుకు ప్రభుత్వం క్రీడా పోటీలు ఏర్పాటు చేసిందని వీటి వల్ల ఉపాధ్యా యులు తమ జీవన విధానంలో మానసికంగా దృఢపడతారని ఉప విద్యాశాఖ అధికారి సుధీర్ అన్నారు. ఉపాధ్యాయ క్రికెట్ క్రీడా పోటీలను సింగగూడెంలో ఈయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులకు త్రో బాల్, పురుష ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండల స్థాయి నుంచి డివిజన్,జిల్లా, రాష్ట్రస్థాయిలో ఈ పోటీలు జరుగుతాయని వివరించారు. ఉపాధ్యాయులకు నిర్వహించే క్రీడల వల్ల ఉపాధ్యాయులలో మానసికంగా ఉత్తేజం కలుగుతుందని దీనివల్ల ఉపాధ్యాయ వృత్తిలో ఉత్సాహంగా ఉంటారని ఉప విద్యాశాఖ అధికారి అన్నారు. క్రీడా పోటీల ప్రారంభంలో సింగగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు స్పందన

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉంగుటూరు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన జాబ్ మేళా కు మంచి స్పందన వచ్చిందని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. ఏపీ స్కిల్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జాబ్ మేళా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగాల హామీని అమలు చేస్తూ యువతకు ఆశా కిరణంగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందన్నారు. జాబ్ మేళాల నియామక ప్రక్రియలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ జాబు మేళాలలో 292 మంది హాజరు కాక 191 మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు జి ఆర్ మనోజ్, ఏఎం సి చైర్మన్ సూరత్తుల జ్యోతి, అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు టెట్ పరీక్ష ప్రశాంతం -డి.ఇ.ఓ కే. వాసుదేవరావు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్-2025) రెండవ రోజు గురువారం ఎటువంటి అంతరాయం లేకుండా ప్రశాంతంగా ముగిసిందని జిల్లా విద్యాశాఖాధికారి కంది వాసుదేవరావు తెలిపారు. రాజమహేంద్రవరం లూథర్‌గిరిలోని రాజీవ్ గాంధీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ పరిధిలో ఉన్న ఐయాన్ డిజిటల్ జోన్ పరీక్ష కేంద్రంలో ఉదయం మొదటి షిఫ్ట్‌లో 955 మందిలో 907 మంది హాజరయ్యారని, 48 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. మధ్యాహ్నం రెండవ షిఫ్ట్‌లో 955 మందిలో 898 మంది హాజరయ్యారని, 57 మంది గైర్హాజరైనట్లు డి.ఇ.ఓ కే. వాసుదేవరావు తెలిపారు.

విశాలాంధ్ర
తూర్పుగోదావరి జిల్లా

గోకవరం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ నర్సింహ కిషోర్

విశాలాంధ్ర - గోకవరం : గోకవరం పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ నర్సింహ కిషోర్ గురువారం సందర్శించారు. స్టేషన్ పరిధిలో సిబ్బంది విధులను స్థానిక సర్కిల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోకవరంలో క్రైమ్‌పై ఎప్పటికప్పుడు పోలీసులు పర్యవేక్షణ చేస్తున్నారని, ప్రస్తుతం క్రైమ్ అదుపులోనే ఉందని ఎస్పీ వెల్లడించారు. అనంతరం 112 కి ఫిర్యాదు చేసిన మహిళలతో ఫోన్లో మాట్లాడి కేసు పై ఆరా తీసిన ఎస్పీ..సీసీ కెమెరాలుపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం క్రైమ్ రేట్ గణనీయంగా తగ్గిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం వల్ల క్లిష్టమైన కేసులను కూడా త్వరితగతిన పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీకాంత్,కోరుకొండ సిఐ సత్యనారాయణ,గోకవరం ఎస్సై పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యువత మత్తుకు దూరంగా ఉండాలి

గంజాయి నిర్మూలనకై 'యువత మేలుకో' పోస్టర్ విడుదల

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : డ్రగ్స్, గంజాయి, వివిధ మత్తు పదార్థాల బారిన పడకుండా, యువత మేలుకో అనే నినాదంతో పోస్టర్లను ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ పోస్టర్‌ను గురువారం రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కృష్ణ నాయక్, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.యుగంధర్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. గంజాయి, డ్రగ్స్ మాఫియా నిర్మూలనకై తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మత్తు పదార్థాల నిర్మూలించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని వారు కోరారు. మత్తు పదార్థాలు విక్రయించడం, గంజాయి వినియోగించడం నేరమని, అటువంటి వారి వివరాలు తెలిస్తే, ప్రజలు 112 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే.శ్రీనివాస్, పి.త్రిమూర్తులు మాట్లాడుతూ జిల్లాలో విపరీతంగా గంజాయి వాడకం కొనసాగుతుందన్నారు. గంజాయి వాడకం అరికట్టడంలో, ప్రభుత్వ అధికారులు ఎంత ప్రయత్నిస్తున్నా నివారించలేని పరిస్థితి తూర్పుగోదావరి జిల్లాలో ఏర్పడిందన్నారు. మత్తు పదార్థాల పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఆర్.భరత్ బి.సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత లేదు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలంలో యూరియా కొరత లేదని 580 టన్నుల యూరియా అందుబాటులో ఉందని దేవరపల్లి మండల వ్యవసాయ అధికారి కే కమలరాజు పేర్కొన్నారు. దేవరపల్లిలో ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు ఈక్రాప్ నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ క్రాప్ నమోదు వివరాలను ఆర్ఎస్కే సిబ్బందికి తెలియజేయాలని రైతులను కోరారు. రైతులు ఎక్కువ మోతాదులో ఎరువులు వాడవద్దని సూచించారు.

గౌరవవేతన చెల్లింపులకై జేసీకి వినతి

విశాలాంధ్ర - తాళ్లపూడి: ప్రభుత్వం ఇప్పటికైనా తమ ఎంపిటిసి, జెడ్పిటిసి ల గౌరవ వేతనం చెల్లించాలని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల గౌరవ వేతనం చెల్లింపు కోసం ఎటువంటి చర్యలు తీసుకోలేదని కోరుతూ తాళ్లపూడి మండల పలువురు ఎంపిటిసిలు,

సర్పంచ్ లు తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ప్రజా ప్రతినిధులకు పార్టీ వేరని ప్రోటోకాల్ కూడా అమలు కావడం లేదని ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, తాళ్లపూడి మండల ప్రెసిడెంట్ ఛాంబర్ అధ్యక్షులు కొమ్మి రెడ్డి పరశు రామారావు, గజ్జరం ఎంపీటీసీ గుంటు చిన్నబ్బాయి, వేగేశ్వర పురం ఎంపీటీసీ లక్ష్మణ రావులు పాల్గొన్నారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల గౌరవ వేతనం త్వరగా వచ్చేలా చూడాలని జెడ్పి సి.ఈ.ఓ ను ఆదేశించారని ఎంపీపీ తెలిపారు.

సి.ఎం.ఆర్.సి.ఈ.టి సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - తాళ్లపూడి: హైద్రాబాద్‌కు చెందిన స్ట్రీట్ కాజ్ సి.ఎం.ఆర్.సి.ఈ.టి అనే సంస్థ ఆధ్వర్యంలో తాళ్లపూడి మండలం పెద్దేవం పంచాయతీ పరిధి లోని రావూరుపాడు, మలకపల్లి స్కూల్స్ లో విద్యార్థులకు సృజనాత్మక కలిగించే సేవా కార్యక్రమాలు చేపట్టింది. పర్యావరణం, విద్యా సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేస్తూ అనేక

సేవ కార్యక్రమాలు చేపట్టడం లో భాగంగా పాఠశాలలో హరిత బీజం అనే కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి విత్తనాలు నాటారు. పాఠశాల విద్యా సదుపాయాలను మెరుగుపరచడానికి పాఠశాలకు ఒక ప్రింటర్ అందజేశారు. శుద్ధజల్ కార్యక్రమం ద్వారా పాఠశాలకు ఒక వాటర్ ప్యూరిఫైర్ అందించి విద్యార్థులు స్వచ్ఛమైన తాగునీటిని పొందేలా చేశారు. తమ సంస్థ ద్వారా భవిష్యత్తులో కూడా మరెన్నో ప్రయోజనకరమైన కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు సంస్థ ప్రతినిధి డివిజనల్ ప్రెసిడెంట్, చికట్ల రాజ రాజేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్లు నిశాంత్, పల్లవి, అమీర్, చరణ్, తరుణ్, సరయు తదితరులతో పాటు స్థానిక నాయకులు తోట రామకృష్ణ, ముత్యాల రావు, కొవ్వూరు ఏ.ఎం.సి. వైస్ చైర్మన్ రేకపల్లి మంగామణి, ఉపాధ్యాయులు రామ్మోహన్ పాల్గొన్నారు.

లీడ్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌కు సంఘమిత్ర విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర -నల్లజర్ల : నల్లజర్ల మండలం, దూబచర్ల శ్రీ సంఘమిత్ర విద్యాలయానికి మరో రికార్డు ఏర్పడింది. ఈ విద్యాలయానికి చెందిన 21 మంది విద్యార్థినీ విద్యార్థినులు ప్రతిష్టాత్మక లీడ్ నేషనల్ ఛాంపియన్షిప్ 2025 రీజనల్

రౌండ్‌కు ఎంపికైనట్లు స్కూల్ డైరెక్టర్ ప్రకటించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు కఠోర శ్రమ, విద్యాసంస్థ అందిస్తున్న నాణ్యమైన శిక్షణ ఫలితంగా ఈ విజయం సాధించారని తెలిపారు. రీజనల్ రౌండ్ శుక్రవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం లో జరుగుతుందన్నారు. స్కూల్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపల్ కెల్లా వంశీకృష్ణ, అకాడమిక్ ప్రిన్సిపల్ అంబటి సంఘమిత్ర, అకాడమిక్ డైరెక్టర్ నెక్కంటి వెంకటేష్, టీచర్స్, తల్లిదండ్రులు విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ జాతీయస్థాయిలో కూడా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

జీతాలు విడుదల చేయాలి

మున్సిపల్ కార్మికుల ధర్నా

విశాలాంధ్ర- రాజమండ్రి అర్బన్ : రాజమండ్రి నగర పాలక సంస్థ శానిటేషన్ విభాగంలో ఆప్కాస్ కార్మికులకు గత రెండు నెలలుగా జీతాలు మంజూరు కాలేదని ఈ పండగ సమయంలో జీతాలు మంజూరు కాకపోతే కార్మికులు ఆర్థిక మానసిక ఆవేదన చెందుతున్నారని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు తెలిపారు గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులను కలిసి కార్మికులకు జీతాలు వెంటనే మంజూరు చేయాలని వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఆనాడు సమ్మె కాలంలో ప్రతి పండక్కి బోనస్ ఇస్తామని చెప్పారని గత రెండు సంవత్స రాలుగా బోనస్ మంజూరు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆనాడు బ్యాంకు ఖాతాలు మారిస్తే జీతాలు పడవని మేమందరం చెప్పినా వినలేదని ఇప్పుడు యాక్సిస్ బ్యాంక్‌కు మారడం వల్ల జీతాలు పెండింగ్లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అధికారులను కలిసిన వారిలో మున్సిపల్ వర్కర్స్ జిల్లా అధ్యక్షులు రెడ్డి రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు తెనాలి దుర్గమ్మ, ఆఫీస్ బేరర్స్ కాకి శారద, బంగారు గిరి, గూడపు గిరి పోలమ్మ, బాలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పుష్కరాల నాటికి సమస్యలు లేని హౌసింగ్ బోర్డు

- అభివృద్ధికి అడ్డాగా హౌసింగ్ బోర్డు
- అన్నా అంటే అందుబాటులో ఉంటా
- హౌసింగ్ బోర్డులో రూ. 2 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

విశాలాంధ్ర - రాజానగరం : దీర్ఘకాల సమస్యలతో సతమతమవుతున్న హౌసింగ్ బోర్డులో రానున్న పుష్కరాలు నాటికి ఒక్క సమస్య లేని గ్రామంగా నిర్మిస్తామని నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామ కృష్ణ అన్నారు.మండలంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా ప్రజా దర్బార్ నిర్వహించారు. సుమారు రెండు కోట్ల ఇరవై లక్షలతో వివిధ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మీ రెండు త్రాగునీటి బోర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ రానున్న రోజుల్లో అతి తక్కువ కాలంలో స్థానికంగా దీర్ఘకాలంగా ఉన్న సమస్యలైన రోడ్లు, డ్రైన్లు, త్రాగునీటి, ఇళ్ల స్థలాలు,దొంగలు భయం వంటి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తాను అధికారంలోకి వచ్చే నాటికి సమస్యలతో ఉన్న హౌసింగ్ బోర్డు లో పల్లెబాటలో భాగంగా ఎనిమిది పర్యాయాలు పర్యటించి సమస్యలు పరిష్కారానికి కృషి చేశానని చెప్పారు. కార్పొరేషన్‌లో విలీనమైన పంచాయతీగా హౌసింగ్ బోర్డు ఉందని, స్థానికంగా ఇంటి పన్ను సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని కూడా త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు. ప్రజాదర్బార్‌కు 350 అర్జీలు వచ్చాయని వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ ఎన్డిఏ కూటమి ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నా యన్నారు.

అన్నా...అంటే అందుబాటులో ఉంటా

తన పై స్థానికంగా కొంతమంది కూటమి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని,అటువంటి ధోరణి విడనాడాలని హెచ్చరించారు. తమ పై ఉన్న నమ్మకంతో స్థానిక ఆడపడుచులు అత్యధిక మెజారిటీతో విజయాన్ని కట్టబెట్టారని, అటువంటి వారికోసం అన్న అంటే అందుబాటులో ఉంటానని, ఒక్క వాట్సప్ మెసేజ్ చేస్తే సమస్యలు పరిష్కారానికి మార్గాలు వేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మీ, ఏపీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గంగిశెట్టి చంటిబాబు, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల బాబు రాయుడు, యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ రాష్ట్ర డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు,ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ నీలపాల అరవ రాజు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వంక మల్లిఖార్జున స్వామి, ఏఎంసీ డైరెక్టర్లు సైతనీ లక్ష్మీ,బొర్రా బాలు,లాలచెరువు గ్రామ టీడీపీ అధ్యక్షులు రాయుడు శ్రీను, కడియం రైల్వే అడ్వైజరీ బోర్డు సభ్యులు బొమ్మల సతీష్, ఎన్డిఏ కూటమి నాయకులు చిట్టిప్రోళ్ళ పద్దరాజు,దేశాల శ్రీను, నూనె వెంకన్న, తోట రామకృష్ణ,వడ్డీ చిన్న,చిర్ల రవీంద్రనాథ్, బొర్రా వెంకటేశ్వర రావు, ప్రకాష్,కాళ్ళ చక్రరావు, పార్లమెంటు జెనరల్ సెక్రటరీ డాక్టర్ అత్రు రాజేష్, సైతని చల్లారావు, యర్రంశెట్టి శ్రీను,మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు ప్రకృతి వ్యవసాయమే మేలు

విశాలాంధ్ర-దేవరపల్లి : ఆరోగ్య పరిరక్షణకు ప్రకృతి వ్యవసాయమే ఎంతో మేలని అని జిల్లా ప్రకృతి వ్యవసాయ శాఖ ప్రాజెక్టు మేనేజర్ బి.తాతారావు పేర్కొన్నారు. దేవరపల్లిలో గురువారం దేవిన రాజేష్, వెంకట రామారావు, జేష్ట శ్రీనివాస్, సిర్ర వెంకట్రావు వ్యవసాయ క్షేత్రాలలో జిల్లాకు చెందిన 35 మంది ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ

ఇచ్చారు. ఈ సందర్భంగా తాతారావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని తెలిపారు. ముఖ్యంగా వరి, ఆకుకూరలు చిరుధాన్యాలు వంటి పంటలను పండిస్తే ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో అధిక దిగుబడులకు తమ ప్రాజెక్టు ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తామని అన్నారు. బయోచార్ చేయు విధానంపై ఆయన మాట్లాడుతూ 100 కేజీల ఘన జీవామృతం 30 కేజీల బొగ్గు పొడి ఒక కిలో సడోబినోస్ పంచగవ్యం, చేప, బెల్లం, గుడ్డు, నిమ్మ ద్రవం కలిపి తయారు చేయాలని వివరించారు. దశపరిని తయారు విధానంలో డ్రమ్ములో పేడ ఆవు మూత్రం అల్లం గుజ్జు పసుపు పచ్చిమిర్చి జ్యూస్ వేప ఆకు ఇంగువ కలిపి 40 రోజులు నిల్వ ఉంచాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఆకుకూరలు పండించే విధానాన్ని వివరించారు. తూర్పుగోదావరి జిల్లా నుండి గోకవరం రాజమండ్రి రంగంపేట సీతానగరం రాజమండ్రి మండలాల నుండి డి ఎం ఎం టీ లు ఎస్ ఎఫ్ ఏ లు గోపాలపురం డివిజన్ ప్రకృతి వ్యవసాయ ట్రైన్ మాస్టర్ సోమిశెట్టి శ్రీనివాస్, ప్రకృతి సిబ్బంది వీరబాబు. కృపావతి 35 మంది ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

కొవ్వూరు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు

విశాలాంధ్ర - కొవ్వూరు : కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం దిశగా పనిచేస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం పంచాయత్ రాజ్ - రూరల్ డెవలప్మెంట్ వర్క్స్ ద్వారా స్పెషల్ అసిస్టెంట్ టు దో స్టేట్ ఫర్ కాపిటల్ ఇన్వెస్టయిమెంట్ నుండి తాళ్ళపూడి మండలం అన్న దేవరపేట టు సూరయ్యపేట రూ. 1.38 లక్షలు, కొవ్వూరు మండలం మద్దూరు-చంద్రవరం రోడ్డు టు వాడపల్లి కాలనీ రూ. 1.75 లక్షలు, కొవ్వూరు మండలం మద్దూరు విలేజ్ రోడ్డు రూ. 1.35 లక్షలు, కొవ్వూరు మండలం దేచర్ల అప్రోచ్ రోడ్డు రూ. 0.85 లక్షలు, చాగల్లు మండలం మార్కొండపాడు టు ఎస్ ముప్పవరం రూ. 2.65 లక్షలు, చాగల్లు మండలం ఎంపీ ఎంపీరోడ్డు టు చాగల్లు రైల్వే ఫీడర్ రోడ్డు రూ. 1.59 లక్షలు మొత్తం 9 కోట్ల 60 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. సర్వ శిక్ష అభియాన్ ద్వారా మొత్తం 2 కోట్ల 18 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని, కొవ్వూరు పట్టణ టిడిపి అధ్యక్షులు అర్జీల్లి రామకృష్ణ, బొండాడ సత్యనారాయణ , ఎండీ బహదూర్ గెల్లా సురేష్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల ప్రచార కార్యక్రమం

విశాలాంధ్ర - కడియం : "బాల్య వివాహ ముక్త్ భారత్" 100 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వేమగిరి (కడియం మండలం) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బాలల రక్షణ అధికారి జి. క్రాంతిలాల్ మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకముందు జరిగే వివాహం బాల్య వివాహం కిందకు వస్తుందని తెలిపారు. ఇందులో ఎవరైనా సహకరించినా, ప్రోత్సహించినా, నిర్వహించినా రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ.1 లక్ష జరిమానా లేదా రెండూ విధించబడుతుందని వివరించారు. విద్యార్థులు ఎవరైనా బాల్య వివాహాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు తప్పనిసరిగా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియ జేయాలని సూచించారు. వ్యక్తిగత భద్రత, మంచి భవిష్యత్తు కోసం విద్య ఎంతో ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో క్రాఫ్ ఆర్గనైజేషన్ జిల్లా కోఆర్డినేటర్ బి. రాజకుమార్, డి ఎల్ ఎస్ ఎ పారా లీగల్ వాలంటీర్ యు. శ్రీనివాస రావు, మహిళా సంరక్షణ కార్యకర్తలు ఎస్. దివ్యవాణి, ఎస్. లావణ్య, జి. చాందిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీకి న్యాయం జరిగిందా?

- టీడీపీ ఏర్పడినప్పటి నుంచి పార్టీకే అంకితం
- కేవలం సొసైటీ చైర్మన్ పదవులను ఇచ్చి చేతులు దులుపుకున్న అధిష్టానం

విశాలాంధ్ర-కొవ్వూరు : కొవ్వూరు నియోజకవర్గంలో టీడీపీ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు పార్టీ జెండాలు మోసిన కార్యకర్తలకు, నియోజకవర్గంలో పార్టీకి ఆర్థికంగాను సామాజికంగాను ఆదుకున్న నాయకులకు ఇప్పటికూటమి ప్రభుత్వంలో న్యాయం జరగలేదని కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలు కూడా భావిస్తున్నారు. 1983లో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పార్టీని స్థాపించిన నాటి నుంచి ఇప్పటివరకు టిడిపి కొవ్వూరు నియోజకవర్గానికి కంచుకోటలా నిలుస్తూ వచ్చింది. 1983 నుంచి ఇప్పటి వరకు స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కృష్ణబాబు ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. మధ్యలో ఒకసారి కాంగ్రెస్, 2019లో వైకాపా విజయం సాధించింది. ఈ సమయంలో టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులు పార్టీకి అండగా నిలబడుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో 2019లో టిడిపి అధిష్టానం నియోజకవర్గంలో కొన్ని సమస్యలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ అధిష్టానం ద్విసభ్య కమిటీ పేరిట ఒక కమిటీని ఏర్పాటు చేసింది. టిడిపి సీనియర్ నాయకులు జొన్నలగడ్డ చౌదరి, కంటమణి రామకృష్ణలను ద్విసభ్య కమిటీ సభ్యులుగా నియమించింది. అప్పటినుంచి 2024లో కొవ్వూరు నియోజకవర్గంలో తిరిగి టిడిపి విజయం సాధించడం వెనుక వీరి కృషి చాలా ఉందనే చెప్పవచ్చు. పార్టీలోని సీనియర్ నాయకులు అందరూ కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు విజయానికి రాత్రనక, పగలనక శ్రమిస్తూ ఆయన విజయానికి కృషి చేశారు. వెరసి నియోజకవర్గంలోనూ రాష్ట్రంలోనూ టిడిపి అధికారం చేపట్టింది. ఈ మధ్యకాలంలో పార్టీలోని నాయకులకు జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులను పార్టీ అధిష్టానం నియామకం చేసింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీకి విశేష సేవలు అందించిన ద్విసభ్య కమిటీ నాయకులు కంటమణి రామకృష్ణకు కొవ్వూరు పట్టణంలోని శ్రీ రామ సొసైటీ చైర్మన్ పదవిని, మరో సభ్యుడైన జొన్నలగడ్డ చౌదరికి తాళ్లపూడి మండలం మలకపల్లి సొసైటీ చైర్మన్‌గాను నియమించింది.

2014 నుంచి 19 వరకు వీరిద్దరూ ఆయా సొసైటీల పదవిని చేపట్టారు. తీరా చూస్తే మళ్ళీ ఆయా సొసైటీలకు చైర్మన్లగా నియమించడం పట్ల కార్యకర్తలు, జూనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత చేసిన తమ నాయకులకు ఇటువంటి పదవులతో సరిపుచ్చటం న్యాయం కాదని బహిరంగంగానే చెబుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర అధినాయకత్వం వీరి పోరాట పటిమను గుర్తించి రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి పదవులకు ఎంపిక చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడుదాం

మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర - నిడదవోలు : తెలుగు భాష గొప్పతనం, ఔన్నత్యాన్ని, కళా సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటుదామని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. గురువారం విజయవాడ భవానీపురంలోని హరిత బెర్మ్ పార్క్ లో మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం

అధ్యక్షుడిగా పి. త్రివిక్రమరావు (విక్రమ్ పూల) బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరై ఆయనతో ప్రమాణం చేయించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ కు అతిథులు ఘన స్వాగతం పలికారు. దుర్గేష్ మాట్లాడుతూ మొట్టమొదటి ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించి, తెలుగు భాష కోసం తన జీవితాన్ని ధారబోసిన మండలి వెంకట కృష్ణారావు పేరును అధికార భాషా సంఘానికి పెట్టడం, తెలుగు భాష గొప్పతనం, ఔన్నత్యం గురించి తెలిసిన వ్యక్తిని అధికార భాషా సంఘానికి అధ్యక్షుడిగా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అధికార భాషా సంఘం ద్వారా తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడేందుకు అధ్యక్షుడిగా కృషి చేయాలని విక్రమ్ పూలకు సూచించారు. అధికార భాషా సంఘం నిర్వర్తించాల్సిన కీలక బాధ్యతలను, కార్యాచరణను ప్రభుత్వం స్పష్టంగా నిర్దేశించిందని ఆ దిశగా పాటుపడాలని విక్రమ్ పూలకు సూచించారు. రాబోయే రోజుల్లో భాషా సాంస్కృతిక విధానాలు ముందుకు తీసుకెళదామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

జిల్లాలో స్క్రబ్ టైఫస్ నివారణకు అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాప్తి చెందకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె. విజయానంద్ గురువారం అమరావతి నుండి జిల్లా

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆరోగ్యం, సంక్షేమం, ప్రజా సేవలకు సంబంధించిన పలు అంశాలను సమీక్షించారు. బొమ్మూరు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే నాలుగు స్క్రబ్ టైఫస్ కేసులు నమోదైన నేపథ్యంలో మరిన్ని కేసులు రాకుండా ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అనుమానిత కేసులపై వెంటనే ల్యాబ్ పరీక్షలు నిర్వహించాలని, జిల్లాలో ఒక్క ప్రాణ నష్టం కూడా జరగకుండా పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో చెత్త కుప్పలు, పొదలు, నిల్వ నీరు తొలగించేందుకు ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. హౌస్-టు-హౌస్ హెల్త్ సర్వే నిర్వహించి ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని, అవసరమైతే ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులు, టెస్ట్ కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. తూర్పు గోదావరి జిల్లాలో ప్రజల సంతృప్తి స్థాయి మంచి స్థితిలో ఉన్నప్పటికీ, సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు తప్పనిసరిగా పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. శాఖల వారీగా నిర్దేశించిన నెలవారీ లక్ష్యాలను కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని కూడా కలెక్టర్ సూచించారు. ఈ లక్ష్యాలపై రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారులు నిరంతర సమీక్ష నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్, జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, డీఆర్‌డీఏ పీడీ వి.వి.ఎస్.ఎస్.యన్. మూర్తి, సీపీఓ అప్పలకొండ, డీడీవో వీణాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు, డీఎంహెచ్ఓ వెంకటేశ్వరరావు, డిపిఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

-జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు

విశాలాంధ్ర - సీతానగరం : రైతులకు అధిక లాభాలు తీసుకువచ్చే ప్రత్యామ్నాయ పంటలపై అందరూ దృష్టి సారించా లని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన రాజానగరం లోని ఎంపీడీవో కార్యాలయంలో రాజానగరం మండల వ్యవసాయ

అధికారి ఎ. కళ్యాణ్ సూర్య కుమార్ ఆధ్వర్యంలో పంటసరళి - సాగు ప్రణాళిక విధానం పై రైతులకు, వ్యవసాయ శాఖ సిబ్బందికి గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటలైన పామ్ ఆయిల్, కోకో, కొబ్బరి, డ్రాగన్ ఫ్రూట్ మరియు ఇతర పంటలు రైతులకు లాభం చేకూర్చే నూతన పద్ధతులను దృష్టి సారించాలన్నారు. పంట మార్పిడి ద్వారా అధిక లాభం చేకూరుతుందన్నారు.జిల్లా ఉద్యాన అధికారి నేతల మల్లికార్జునరావు, జిల్లా అనిమల్ హస్బండ్రీ మరియు జిల్లా ఫిషరీస్ డిపార్ట్మెంట్ జెడిఎ వివిధ అంశాలే ప్రసంగించారు. కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారి ఎ. నాగదేవిశ్రీ , ఏఈఓ ఎం. నాగేశ్వరరావు, పామ్ ఆయిల్ కంపెనీ బదిరెడ్డి సత్యనారాయణ, సిబ్బంది,రైతులు ప్రగడ రాంబాబు,పెద్దశెట్టి ప్రసాద్, దొడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాజానగరం- సూర్యారావుపేట విభజన వద్దు

- వ్యతిరేకించిన గ్రామ సర్పంచ్
- మండలాధికారులకు వినతిపత్రాలు అందజేత

విశాలాంధ్ర - రాజానగరం : తమ గ్రామాలైన రాజానగరం సూర్యారావుపేటలను విభజన పేరుతో విడదీయవద్దని రాజానగరం గ్రామ సర్పంచ్ కుందేటి ప్రసాద్, ఉప సర్పంచ్ కొల్లి వీర్రాజు అన్నారు. పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజానగరం, సూర్యారావుపేట గ్రామాలను విభజన పేరుతో విడతీస్తున్నట్లు వచ్చిన అంశంపై సర్పంచ్ కుందేటి ప్రసాద్, ఉప సర్పంచ్ కొల్లి వీర్రాజు,వార్డు సభ్యులు ప్రగడ చక్రి తదితరులు కలిసి ఎంపిడివో,తహశీల్దార్, పంచాయితీ కార్యదర్శులకు గురువారం వినతి పత్రం అందజేశారు.అనంతరం స్థానిక విలేకరులతో చరవాణిలో మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా రెండు గ్రామాలు కలిసిమెలిసి ఉన్నాయన్నారు. రాజానగరం పంచాయతీతోనే అభివృద్ధి జరిగిందన్నారు. గతంలో రాజానగరంలోని రావులచెరువు నీటిని రెండు గ్రామాల ప్రజలకు త్రాగు నీటిని వాడుకునే వాళ్ళమని గుర్తుచేసుకున్నారు.తమ గ్రామానికి చెందిన విద్యార్థులు ఉన్నత చదువుల కోసం రాజానగరం వెళ్తారని,వీటిని దృష్టిలో పెట్టుకొని విభజన అంశాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.తమ రెండు గ్రామాల అభివృద్ధికి అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు

విశాలాంధ్ర గోదావరి
కాకినాడ జిల్లా

ఆటో స్టాండ్‌కు స్థలం ఇప్పించండి

ఎమ్మెల్యేకు ఆంధ్రా ఆటో వాలా జిల్లా కమిటీ వినతి

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో ఆటో స్టాండ్ ఏర్పాటు చేసుకునేందుకు స్థలాన్ని ఇవ్వాలని ఆంధ్ర ఆటోవాలా యూనియన్ జిల్లా కమిటీ మరియు డివిజన్ కమిటీ ఆటో యూనియన్ కమిటీల ఆధ్వర్యంలో గురువారం అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావుని కలిసి విన్నవించారు. ఆంధ్ర ఆటో వాలా యూనియన్ జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి సత్తిరాజు, ప్రధాన కార్యదర్శి ఊటల వెంకటేష్‌లు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ సుమారు 25 సంవత్సరాల నుండి ఆటో కార్మికులు నిత్యం సమావేశాలు ఎక్కడన్నా ఖాళీ స్థలాల్లో చెట్లు కింద పెట్టుకునే పరిస్థితి ఉందని, అందరూ కూడా ముక్తకంఠంతో ఎమ్మెల్యేని జిల్లాలో ఉన్న అన్ని ఆటో కార్మిక సంఘాలు నాయకులు, కార్మికులు కూడా తెల్లవారితే అమలాపురం వచ్చే విధంగా ఉంటుంది. మాకు ఒక యూనియన్‌కి స్థలం కేటాయించి మా అందరి యొక్క ఆలోచనను మీరు నెరవేరుస్తారని నమ్మకంతో మీ దగ్గరికి వచ్చాం. కూటమి ప్రభుత్వంలో మీ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ స్థల సేకరణ కేటాయించి జిల్లాలో ఉన్న ఆటో యూనియన్ అందరికీ సమావేశాలు పెట్టుకునే విధంగా మీరు ఏర్పాటు చేస్తారని తెలియజేస్తూ కార్మికుల దినోత్సవం సందర్భంగా మేడే రోజున ప్రతి కార్మికుడికి రెండు జతలు యూనిఫామ్ ఖాకీ యూనిఫాం ప్రభుత్వంచే ఇప్పించే విధంగా, మీ ద్వారా ముఖ్యమంత్రికి తెలియజేయాలని కోరుతూ మీరు డేటు చెప్పిన తర్వాత జిల్లా వ్యాప్తంగా ఒక యూనియన్ సమావేశం ఏర్పాటు చేసే విధంగా మేము ఉంటామని మీకు తెలియజేస్తూ అమలాపురం పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేని చోట ఆటో స్టాండ్ ఏర్పాటు చేసే విధంగా మాకు మీరు ఏర్పాటు చేయాలని, అమలాపురంలో 22 మండలాల ఆటో కార్మికులు ఇక్కడికి వచ్చి వెళుతూ ఉంటారు కాబట్టి వాళ్లకి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాకింగ్ స్థలాలు, పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వాసంశెట్టి సత్తిరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊటాల వెంకటేష్, డివిజన్ అధ్యక్షులు బొలిశెట్టి శంకర్, జిల్లా డివిజన్ కమిటీ సభ్యులు, రాయుడు సత్యనారాయణ, మట్టపర్తి వెంకట్ నారాయణ, కాళ్ల భీమరాజు, బర్రా సుబ్బారావు, పప్పుల ఆదినారాయణ, దొంగ శివ, కమిటీ సభ్యులు 50 మంది పాల్గొన్నారు.

హోరాహోరీగా దక్షిణ మండల అంతర్ వర్సిటీ
వాలీబాల్ చాంపియన్‌షిప్ పోటీలు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్(పురుషుల) ఛాంపియన్ షిప్ పోటీలు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల నిర్వహిస్తున్న విషయం విదితమే. రెండవ రోజు పోటీలు వివిధ టీమ్‌ల మధ్య హెూరాహెూరీగా సాగాయని ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో పూల్ డి-ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజ్ నిర్వహణలో జరుగుతున్నాయని, ఈ సంవత్సరం పోటీలు నాకౌట్-కమ్-లీగ్ ఫార్మాట్‌లో నిర్వహించబడుతున్నాయి. రెండవ రోజు ఉదయం 7-00 గంటలకు ప్రారంభమైన పోటీలు సాయంత్రం వరకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎంతో ఉత్కంఠగా జరిగాయి, రెండవ రోజు పోటీలలో భాగంగా జెప్పియార్ యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, కెఎల్‌ఈ యూనివర్సిటీ, కేరళ వెటర్నరీ యూనివర్సిటీ, జెఎన్‌టియు అనంతపురం యూనివర్సిటీ, విట్ వెల్లూరు తమిళనాడు తదితర జట్లు తలపడగా, రెండవ రౌండ్ విజేతలుగా జెప్పియార్ యూనివర్సిటీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కన్నూర్ యూనివర్సిటీ, జెఎన్‌టియు ఎ అనంతపూర్, జెఎన్‌టియు హైదరాబాద్, వెల్ టెక్ చెన్నై, కర్పగం కోయంబత్తూరు జట్లు నిలిచాయని ఆదిత్య యూనివర్సిటీ వ్యాయామ ఉపాధ్యాయ విభాగాధిపతి డా ఎన్ రవి తెలిపారు.

ఘనంగా హాక్ స్ప్రింట్ -2కె 25 హ్యాకథాన్

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య యూనివర్సిటీ ఘనంగాహాక్ స్ప్రింట్-2కె 25 హ్యాకథాన్‌ను గూగుల్ క్లౌడ్ సహకారంతో నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో-చాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ హ్యాకథాన్‌ను గీక్స్ ఫర్ గీక్స్ టీమ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ప్రతిభావంతమైన కోడర్స్, డిజైనర్లు, సమస్యల పరిష్కార కులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు, కలిసి పనిచేసే, నిజ జీవిత సమస్యలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభావవంతమైన పరిష్కారాలు రూపొందించేందుకు అద్భుతమైన వేదికగా నిలుస్తోంది అని వక్తలు అభిప్రాయపడ్డారు. అలాగే, ఈ కార్యక్రమంలో మొత్తం 148 జట్లు మరియు 621 మంది పాల్గొంటున్నట్లు డా ఎం శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమానికి హెనోటిక్ గ్రూప్, వ్యవస్థాపకుడు ఌ సిఈఓ, బి మల్లేష్, గౌరవ అతిథిగా హాజరై కార్యక్రమానికి మరింత స్థాయి పెంచారు. మరియు గీక్స్ ఫర్ గీక్స్ మెంటర్లు అయిన హర్షవర్ధన్ సింగ్ మరియు దేవాశిష్ ఖారే పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేసి, ఈ ఈవెంట్‌ను విద్యార్థులకు మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమానికి ఆదిత్య యూనివర్సిటీ నుండి ప్రో-చాన్సలర్ డా ఎన్ సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రో-చాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి, ప్రో వైస్-చాన్సలర్ (అకడమిక్స్) డా ఎస్ రమాశ్రీ, ప్రో వైస్-చాన్సలర్ (ఇంజనీరింగ్ ఌ సైన్సెస్) డా ఎ రమేష్, రిజిస్ట్రార్ డా జి సురేష్, డీన్స్, అసోసియేట్ డీన్స్ మరియు హెచ్‌ఓడీలు హాజరయ్యారు. ఈ హ్యాకథాన్‌కు ఐటి విభాగాధిపతి డా ఎం రాజబాబు కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించారు.

సర్పంచ్‌పై గర్భిణీ ఫిర్యాదు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : ఆశా కార్యకర్తల నోటిఫికేషన్ రావడంతో తీర్మాన అప్లికేషన్ పై సంతకం కోసం ప్రయత్నించిన ఎండపల్లి సర్పంచ్ సంతకం చేయకపోవడంతో గురువారం నూతటి చాందిని సర్పంచ్‌పై ఎంపీడీవో లక్ష్మీ రెడ్డికి ఫిర్యాదు చేసింది. ఆమె తెలిపిన వివరాలు ప్రకారం బుధవారం కొత్తపల్లి పిహెచ్సి నుండి తీర్మానం సంతకాలు పెట్టించి ప్రాథ మిక వైద్యం కేంద్రానికి తీసుకురావాలని తెలపడంతో విహెచ్ఎన్‌సి సంతకం కోసం గ్రామ సచివాలయానికి వెళ్ళగా సర్పంచ్ అక్కడ లేకపోవడంతో అక్కడ నుండి తీర్మానం మీద సంతకం చేయాలని ఆఖరి రోజు సార్ అని బ్రతిమిలాడిన గర్భిణీ అని చూడకుండా అరుస్తూ కేకలు వేశారని ఆమె తెలిపింది. సంతకం చేయకుండా అటు ఇటు సర్పంచ్ తిప్పుతున్నారని ఎంపీడీవోకు ఫిర్యాదు చేసి న్యాయం చేయాలని ఆమె కోరారు.

నగరంలో మెటల్ రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

విశాలాంధ్ర - మామిడికుదురు : నగరం గ్రామంలోని మొల్లేటివారిమెరక శివారు రెండు పెట్రోల్ బంకుల మధ్య ఉన్న ప్రాంతానికి సీసీ రోడ్డు నిర్మించాలని స్థానికులు కోరారు. ఇక్కడ ఉన్న ప్రజలు, వ్యాపారులు, విద్యా సంస్థల్లో చదువుతున్న స్టూడెంట్స్ పేరెంట్స్ కోరారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి కూనపరెడ్డి సురేష్ కుమార్, సర్పంచ్ జాలెం రమణకుమారి గురువారం ఆ రోడ్డును పరిశీలించారు. అక్కడి పరిస్థితులను స్వయంగా చూసి రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వారి వెంట టీడీపీ సీనియర్ నాయకులు జాలెం సుబ్బారావు వార్డు సభ్యులు మొల్లేటి శ్రీనివాస్, కోళ్ల సురేష్ బాబు ఉన్నారు.

ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యం

విశాలాంధ్ర - మామిడికుదురు : పి గన్నవరం నియోజక వర్గంలో ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు ప్రజల్లోకి వెళ్లి "వాడవాడకు మన ఎమ్మెల్యే గిడ్డి" అనే బృహ త్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు పి గన్న వరం నియోజక వర్గ శాసన సభ్యులు గిడ్డి సత్య నారాయణ ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ప్రజలు నేరుగా తమ సమస్యలు ఎమ్మెల్యేకి విన్నవించుకొనేలా చేస్తున్న ఏర్పాట్లు సత్ఫలితాలను ఇస్తున్నాయి. పార్టీలకి అతీతంగా ఎవరికి ఏ సహాయం కావాలన్నా తనను సంప్రదిస్తే ఆపద్బాంధవుడులా ఆదుకుంటాననే హామీ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఇవ్వడంతో నియోజకవర్గంలో ఎమ్మెల్యే గ్రాఫ్ క్రమ క్రమంగా పెరుగుతోంది. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ లో తన మార్క్ పనితనం వల్ల ఎంతో మంది లబ్ధిదారులకు అండగా నిలవడం, ప్రకృతివైపరీత్యాలలో క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేసి, స్థానిక సమస్యలు తక్షణమే పరిష్కారం చేయడం వల్ల ప్రజల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై ఇది మంచి ప్రభుత్వం..మన ఎమ్మెల్యే గిడ్డి..అనే భావన కలగజేసింది...దీనికి తోడు ఇటీవలే అంబాజీపేట, మామిడికుదురు మండలాలకి చెందిన వైసిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సమక్షంలో జనసేన పార్టీ కండువా కప్పుకోవడం ఆయన పనితీరుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న వివిధ రకాల సమస్యలను వినతి పత్రం రూపంలో ఎమ్మెల్యేకి నేరుగా అందజేయడం వల్ల వాటిని పరిశీలించి సంభందిత అధికార యంత్రాంగంతో మాట్లాడి వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవడం పట్ల నియోజక వర్గ ప్రజల పై ఆయనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ..వినతులు స్వీకరిస్తూ....వాటిని పరిష్కరిస్తూ...నేనున్నానని అభయమిస్తూ ఉండటమే "వాడ వాడకు మన ఎమ్మెల్యే గిడ్డి" కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అంటున్నారు.

క్రీడా రంగంపై కేంద్రం దృష్టి

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, శిక్షణా కేంద్రాలు, ఖేలో ఇండియా కార్యక్రమాల పురోగతిపై రాజ్యసభలో గురు వారం ముఖ్యమైన వివరాలు వెల్లడయ్యాయి. రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు అడి గిన ప్రశ్నకు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి డా మన్‌సుఖ్ మాండవియా సమగ్ర సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో ఖేలో ఇండియా సెంటర్లు, స్టేట్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, జిల్లా స్థాయి శిక్షణా కేంద్రాలు, సాయ్ చీజూజులు, ాజలు, అవుట్‌రిచ్ కార్యక్ర మాలు వంటి అన్ని శిక్షణా సదుపాయాల వివరాలు ప్రభుత్వ డాష్‌బోర్డుల్లో అందుబాటులో ఉన్నాయని మంత్రి తెలి పారు. క్రీడా నిధులు రాష్ట్రాల వారీగా కాకుండా పథ కాల వారీగా కేటాయించబడుతాయని ఆయన స్పష్టం చేశారు. ఫలితంగా, గత ఐదేళ్లలో కాకినాడ జిల్లాకు ప్రత్యేక నిధుల కేటాయింపుపై వేరే రికార్డు లేనట్లు మంత్రి స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా క్రీడా రంగానికి భారీగా నిధులు కేటాయిస్తు న్నట్లు వివరాలు వెల్లడించారు. 2024-25లో రూ.2332. 50 కోట్లు, 2023-24లో రూ.2380. 86 కోట్లు, 2022-23లో రూ. 1907.69 కోట్లు కేటాయించగా, వీటి వినియోగం 90-95 శాతాల్లో నమోదైందన్నారు. అలాగే, 2023-24 నుంచే ఖేలో ఇండియా అథ్లెట్లను ఖ్రాూ పథకంలో చేర్చినట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో, ముఖ్యంగా కాకినాడ జిల్లాలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆధునిక శిక్షణా కేంద్రాలు, యువ క్రీడాకారులకు అవకాశాల విషయాల్లో ఎంపీ సానా సతీష్ బాబు నిరంతరంగా కృషి చేస్తున్నారని. ఆయన తాజా ప్రశ్నతో ఆంధ్రప్రదేశ్ క్రీడా అభివృద్ధి అంశం మళ్లీ కేంద్ర దృష్టిని ఆకర్షించినట్లు అయింది.

కార్తికేయ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : మండలంలోని కొండెవరం గ్రామంలో కార్తికేయ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ మొగల్ కాశీ విశ్వనాధ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీ, ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ కర్రి దివ్య పలువురిని పరీక్షించారు. అవసరమైన వాళ్ళకి ఉచితంగా రక్త పరీక్షలన్నీ నిర్వహించి, మందులను ఉచితంగా అందజేశారు. ఈ వైద్య శిబిరము నందు 250 మందికి ఉచితంగా వైద్య సేవలు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పుల్ల కొండబాబు, మారిశెట్టి సత్తిబాబు, తోట ప్రసాద్, గాది నాని, గాది రాకేష్, మేడిశెట్టి రాజేష్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో ఓటర్ రికార్డుల సరిపోలిక వేగవంతం

- అధికారులకు అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ ఆదేశాలు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగరంలో ఓటర్ జాబితా పరిశీలన, సరిచూచే ప్రక్రియను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కేటి సుధాకర్, ఆర్డీఓ ఎస్ మల్లిబాబులు బూత్ లెవెల్ అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. 2002లో నమోదైన ఓటర్ల వివరాలను 2005 రికార్డులతో స్పెషల్ ఇన్సెంటివ్ రీజన్ విధానంలో త్వరితగతిన సరిపోల్చాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ వివరాలను విశ్లేషించి ఖచ్చితమైన జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. నియోజకవర్గంలో ఈ ప్రక్రియ మందగించిన విషయాన్ని గుర్తుచేస్తూ, అలాంటి పరిస్థితులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించిన అధికారులు, ఈ విధానం ద్వారా ఎటువంటి అవకతవకలు చోటుచేసుకోకుండా శుద్ధమైన ఓటర్ జాబితా సిద్ధం చేయగలమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఈఆర్ఓ కె శ్రీనివాస్ మాట్లాడుతూ శనివారం, ఆదివారాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ాx= విధానం ముమ్మరం చేయాలని సూచించారు. సోమవారం జరిగే సమీక్ష సమావేశానికి ప్రతీ అధికారి పూర్తి స్థాయి నివేదికతో హాజరు కావాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఈ, ఆర్వోలు, డిప్యూటీ తాసిల్దార్ వివిఆర్ఎస్ కృష్ణకుమారి, ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ కె గోవింద్ రాజు, ఏఎస్‌డబ్ల్యూఓ కే రాధ, డిప్యూటీ సిటీ ప్లానర్ కెవి కృష్ణారావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఏ శ్రీధర్, బూత్ లెవెల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

రాజ్యాధికారణకు కృషి చేయాలి

- కాపు జేఏసీ మరింత బలోపేతం చేయాలి
- కార్పొరేషన్ నిధుల విడుదలకు డిమాండ్

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్రంలోని కాపు సంఘాలు ఒక తాటి మీదకి రావాలని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు పిలుపునిచ్చారు. గురువారం కాకినాడలోని కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కాపు, తెలగ, వంటరి, బలిజ, తూర్పు, మున్నూరు కాపు రాష్ట్ర జేఏసీ ఆత్మీయ సమావేశం దాసు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రంలో పలు జిల్లాలను కాపు జేఏసీ ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న కాపులకు ప్రాధాన్యతనిచ్చి, పరిపాలన సాగాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కాపుల అండదండలతోనే అధికారం చేజిక్కించుకుని అధికారం కొనసాగిస్తుందన్నారు. ఈ సందర్భంగానే రాష్ట్రంలోని కాపు సంఘాలన్నీ ఒక తాటి మీదకు వచ్చి ఒకే మాటగా కొనసాగినట్లయితే భవిష్యత్తు కాపులదేనని ఆశా భావం వ్యక్తం చేశారు. రాష్ట్ర కాపు జేఏసీ నాయకులు ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ శాంతియుతంగా కాపులు తమ పోరాటాన్ని కొనసాగి స్తున్నారని దానిని తక్కువగా అంచనా వేయొద్దని సూచించారు. ప్రకాశం జిల్లా కాపు నాయకులు కాకు పాటి వెంకటేష్, అనంతపురం జిల్లా కాపు నాయ కులు రాయల బాబులు మాట్లాడుతూ ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో కాపుల మనుగడ కష్టంగా ఉందని, వారిని చైతన్యం చేయాల్సిన బాధ్యత నాయకులపై ఉందని సమావేశం దృష్టికి తీసు కువచ్చారు. కాపు సద్భావన సంఘం గౌరవాధ్యక్షులు బసవా ప్రభాకర్, చందు జనార్దన్లు మాట్లాడుతూ ప్రతినెల 15వ తేదీన ఒక జిల్లాలో కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. విశాఖ జిల్లా కాపు సంఘం నాయకులు కర్రి వెంకట రమణ మాట్లాడుతూ కాపు భరోసా కేంద్రాల ద్వారా కాపులకు సంక్షేమం చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లా చెందిన కాట్నం వెంకటరత్నాలు, బాసెట్టి ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, గంగిరెడ్డుల వెంకట రమణ, కిరణ్, పి సేతు మాధవరావులు మాట్లాడుతూ కాపు సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని సమావేశంలో తెలిపారు. నూకల మాధవరావు తదితర కాపు నాయకులు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే సమావేశాలకు హాజరయ్యి కాపు సమాజ శ్రేయస్సు కోసం అందరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ముఖ్యంగా కాపులలో 70% నిరుపేదలుగా ఉన్నారని వారిని ఆర్థికంగా పైకి తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందని వక్తలు కోరారు. ఇచ్చిన ప్రభుత్వ హామీ మేరకు కాపు కార్పొరేషన్ ద్వారా రెండు బడ్జెట్లలో కేటాయించిన 2000కోట్లను విడుదల చేయాలన్నారు. అలాగే బీసీల్లో చేర్చేంతవరకు ఈబీసీ కోటాను నిర్వహించాలని సూచించారు. రాజ్యాధికార దశగా ప్రయత్నం చేయాలని పలువురు నేతలు తమ ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కాపు ఐక్యతను ప్రదర్శించారు. రాష్ట్ర జేఏసీ నాయకులు ఆరేటి ప్రకాష్, ఎర్ర వేణుగోపాల రాయుడు, రామదేవు సీతయ్య దొర, మల్లాడి విష్ణు, వంగ సత్యనారాయణ, జంక్షన్ బాబ్జి, కోన ఉమేష్, కూరాకుల చినబాబు, మావులూరి సురేష్ నాయుడు, గొల్లపల్లి లక్ష్మణరావు, మాధవరపు తిరుమలరావు, గుండు శ్రీనివాసరావు, వాసిరెడ్డి జ్యోతి కుమార్, దూళ్ళ నాగభూషణం, కొప్పిశెట్టి శ్రీను, గంగిరెడ్డి వెంకటరమణమూర్తి, తుమ్మలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - రాజోలు : మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై కార్యదర్శులు, సర్పంచులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే దేవ వర ప్రసాద్ సూచించారు. గురువారం రాజోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కడలి శ్రీదుర్గ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రజాప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో తాగునీరు, విద్యుత్ సరఫరా పై ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన రాజోలు గ్రామంలో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ నెలాఖరులోగా డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు స్థల సేకరణ పూర్తి చేయాలని సూచించారు. ఏవో సత్యనారాయణ 2026 - 27 సంవత్సరానికి సంబంధించిన మండల పరిషత్ వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా రూ. 86,000 మిగులు బడ్జెట్‌కు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, జెడ్పీటీసీ మట్టా శైలజ, మార్క్ ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెదకాపు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహశీల్దార్ భాస్కర్, సీఐ నరేష్ కుమార్, ఎస్సై రాజేష్ పలు గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గౌరవవేతనం ఇవ్వండి : ఎంపీటీసీలు, సర్పంచులు

విశాలాంధ్ర - ఐ పోలవరం : గ్రామాల్లో ప్రజలే దైవంగా, మన ఊరు, మన ప్రజలు, మన బాధ్యత అంటూ అందరితో కలిసి మెలిసి జీవించే స్థానిక ప్రజా ప్రతినిధులకు గౌరవ వేతనం ఇవ్వడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుంది. ఎంపిటిసిలు, సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు 24 నెలలుగా గౌరవ వేతనం ఇవ్వడంలేదని గ్రామాల్లో ఉండే స్థానికనేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం చివర ఆరునెలలు నుండి, ప్రస్తుత ప్రభుత్వం నేటి వరకు కూడా సర్పంచులకు, ఎంపీటీసీలకు గౌరవవేతనం ఇవ్వలేకపోయారని మండలంలో స్థానిక ప్రజా ప్రతినిధులు వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సరైన గౌరవం ఇవ్వాలని తెలిపారు.

సాహిత్య రంగంలో కవి బత్తులకు అవార్డు



విశాలాంధ్ర - రాజోలు : దళిత సాహిత్యంలో చేసిన విశిష్ట సేవలకు గాను దళిత చైతన్య వేదిక వ్యవస్థా పకులు ఉద్యమ కవి, బత్తుల మురళీ కృష్ణకు పైడి తెరేష్ బాబు స్మారక సాహిత్య అవార్డు లభించింది. రాజోలులో గురువారం బత్తుల మురళీ కృష్ణ మాట్లాడుతూ గుంటూరులో డిసెం బర్ 14వ తారీఖున జరిగే మాలల ఆత్మీయ కలయిక సమావేశంలో మాల మహాసభ ఉభయ తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు మల్లెళ్ళ వెంకట్రావు, గోళ్ళ అరుణ్ కుమార్‌ల చేతుల మీదుగా ప్రముఖుల సమక్షంలో ఆ అవార్డును అందుకోనున్నట్లు తెలిపారు. తాను వర్గీకర ణకు వ్యతిరేకంగా రాసిన జముకు దీర్ఘ కవిత పుస్తకానికి తెలంగాణ రాష్ట్ర ప్రముఖ ఉద్యమ సాహి త్యవేత్త పైడి తెరేష్ బాబు స్మారక సాహిత్య అవార్డు ప్రదానం చేస్తున్నట్లు నిర్వాహకుల నుండి వాట్సప్ ద్వారా సమాచారం వచ్చిందని బత్తుల మురళీకృష్ణ అన్నారు. తనతో పాటుగా సహజకవి మోకా రత్న రాజు కూడా కలేకూరి ప్రసాద్ స్మారక సాహిత్య అవార్డు అందుకొనున్నట్లు బత్తుల మురళీకృష్ణ తెలిపారు. దళిత సాహి త్యంలో సుప్రసిద్ధ ప్రతిష్టాత్మక పైడి తెరేష్ బాబు స్మారక సాహిత్య అవార్డు అందుకోవడం యాదృచ్ఛికం కాదని, దళిత సాహిత్యంలో చేసిన సేవలకు తగిన గుర్తింపని మురళీకృష్ణ తెలిపారు.

పాఠశాల సందర్శించిన ఎంఈఓ

విశాలాంధ్ర - సామర్లకోట : పాఠశాల సందర్శనలో భాగంగా సామర్లకోట మండలం జమున నగర్‌లోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలను గురువారం మండల విద్యాశాఖ అధికారి వై శివరామ కృష్ణయ్య సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న గ్యారంటీ ఎఫ్ఎంఎల్ ప్రోగ్రాం తీరును పరిశీలించి 100% విజయవంతం అయ్యేలాగా చర్యలు చేప ట్టాలని ప్రధాన ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఈ ప్రోగ్రాం ఒకటి నుంచి ఐదో తరగతి చదివి పిల్లల వరకు ఇది ప్రతిరోజు మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభమై మూడున్నర వరకు ఉండాలని అన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వంద రోజులు యాక్షన్ ప్లాను సిద్ధం చేశామని ప్రతిరోజు స్లిప్ టెస్ట్ నిర్వహించి వారు మార్కులను లిప్ యాప్ అప్లోడ్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయప్రకాష్ మరియు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిత్యావసర సరకుల వితరణ

విశాలాంధ్ర - కరప : అగ్నికుల క్షత్రియ పేటకు చెందిన వాడ్రేవు సూకరాజు గుండుపోటుతో మరణించడంతో ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆసరా చారిటబుల్ ట్రస్టు ముందుకు వచ్చింది. సంస్థ అధ్యక్షులు షేక్ మహమ్మద్ అలీమ్ బియ్యం, కిరణా నిత్యవసర సరుకులను గురువారం అందించారు. అలీం మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవగా ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ఆసరా ట్రస్టు ద్వారా ఏర్పాటు చేయుట జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేగల లక్ష్మీ, పోలిశెట్టి తాతీలు, అప్పల నరస తదితరులు పాల్గొన్నారు.

లూటుకుర్రులో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - మామిడికుదురు : లూటుకుర్రు గ్రామంలోని ఎన్టీఆర్ కాలనీ నుంచి కడలి వారి గ్రూపు వరకు నిర్మించనున్న సిమెంట్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ అడబాల తాతకాపు గురువారం శంఖు స్థాపన చేశారు. సీసీ రోడ్డు నిర్మాణానికి ఎన్ఎస్ఈజీఎస్ నిధులు రూ.50 మంజూరు అయ్యాయని సర్పంచ్ తెలిపారు. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఈ నిధులను మంజూరు చేశారన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి రోడ్డును అభివృద్ధి చేస్తున్నామని, గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నామన వెంకటేశ్వంరావు. ఉప సర్పంచ్ కోట రామ్మోహనరావు, స్థానికులు విళ్ల సుబ్బారావు, బోనం బాబు, పి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులు శ్రీరంరెడ్డి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రౌతులపూడి : రౌతులపూడి మండలం మల్లంపేట గ్రామంలో గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరంరెడ్డి శ్రీనువాస్ జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ మహిళలు, యువత ఘనంగా నిర్వహించారు. శ్రీను ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో సుఖ, సంతోషాలతో ఉండాలని మహిళలు ఆశీర్వాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పెద్దలు రెడ్డి రామకృష్ణ, ఎస్ఆర్‌కె నాయుడు, వైస్ సర్పంచ్ రాయపురెడ్డి, కన్నబాబు బంగారు సోమినాయుడు, గాడి సూకరాజు, శెట్టి సత్తిబాబు, నాగేష్, నాగబాబు, జిగిరెడ్డి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఒంటరి మహిళలు, బాలికల రక్షణ బాధ్యత మహిళా పోలీసులదే

విశాలాంధ్ర - అమలాపురం : మహిళా పోలీసులందరూ కూడా వారి పరిధిలో ఒంటరిగా ఉండే ఆడవారి రక్షణ చూసు కోవాలని, పాఠశాలకు వెళ్లే ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని అమలాపురం డిఎస్పి టిఎస్ఆర్ కె ప్రసాద్ ఆదేశించారు. అమలాపురం సబ్ డివిజన్ నందు ఉన్న మహిళా పోలీస్ అందరితో బుధవారం అమలాపురం డిఎస్పి టిఎస్ఆర్ కె ప్రసాద్ సత్యసాయి కళ్యాణ మండపం నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఉత్తర్వుల ప్రకారం డిఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ మహిళలకు వారిపై జరిగే సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని, పాఠశాలలను ఉమెన్ హాస్టల్స్‌ను తరచుగా తనిఖీ చేస్తూ ఎవరైనా ఆకతాయిలు వారిని ఇబ్బంది పెడితే ఆ సమాచారంను స్థానిక ఎస్‌హెచ్‌ఓకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉండాలని, స్థానికంగా ఉండే మహిళలు, ఆడపిల్లల రక్షణ గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిఎస్పి సూచించారు. ఈ సమావేశంలో అమలాపురం పట్టణ సీఐ పి వీరబాబు, అమలాపురం రూరల్ సీఐ ప్రశాంత్ కుమార్, అమలాపురం పట్టణ ఎస్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

హిందూ సమ్మేళనం విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కొత్తపేట : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా హిందూ బంధు వులను అందరిని ఏకం చేస్తూ తలపెట్టిన కార్యక్రమం హిందూ సమ్మేళనం అని ఈ సభను డిశం బర్ 25వ తేదీన కొత్తపేటలో ఆర్యవైశ్య కళ్యాణ మండ పంలో జరుగు తుందని దీనిని విజయవంతం చేయాలని శిల్పి డీ రాజ్ కుమార్ కోరారు. వడయార్ మాట్లాడుతూ సంస్కృత కార్యక్రమాలతో ప్రారంభం అవు తుందని ఈ కార్యక్రమానికి శృంగవృక్షం పిఠాధిపతి, ధార్మిక సామజిక పరిషత్ అధ్యక్షులు సాయి దత్త నాగసంద సరస్వతి స్వామీజీ, ప్రధాన వక్తగా చంద్రశేఖర్ ఆర్ ఎస్ఎస్ ప్రాంత శారీరక్ ప్రముఖ్ ఒంగోలు విచ్చేస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యనందం, ఆర్ఎస్ఎస్ కోనసీమ బౌద్ధ ప్రముఖ్ టిఎస్ఆర్ ఆంజనేయులు, నిర్వహణ సమితి సభ్యులు సత్తిరాజు ఉషా రాణి, చోడపనీడి భాస్కర్ రావు, బందారు చిన గంగరాజు, శ్రీగ్రాకోలాపు ఉషా క్రాంతి, దునబోయిన నాగేశ్వరావు, సిద్ధంశెట్టి గంగారావు, మట్ట వెంకటేశ్వరరావు, పచ్చిపులుసు వెంకటేష్ గుప్తా, బీజేపీ మండల అధ్యక్షులు సంపతి కనకేశ్వరరావు, రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ పాలాటి మాధవ స్వామి, కోటిపల్లి సుబ్రహ్మణ్యం, ఉద్ధరాజు ప్రసాద్ రాజు, అన్యం పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉంటా

- వైసీపీ నేత మురళి రాజు రూ.35 వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : అగ్నిప్రమాదం బాధితులకు అండగా ఉంటానని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత, నరసాపురం పార్ల మెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళి రాజు అన్నారు. మండలం లోని పెద్దిపాలెం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన రాళ్ళ అప్పారావు, రాళ్ళ రాజు, రాళ్ళ ఆనంద్‌రావులును పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి రూ.10 వేలు చొప్పున రూ.30 వేలు ఆర్థిక సహాయం అందించారు. పాక్షికంగా దెబ్బతిన్న కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మురళీ రాజు మీడియాతో మాట్లాడుతూ అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, కనీసం వసతులు కల్పించకపోవడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు పక్కా గృహాలు నిర్మించి తగు వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాకా చంటిబాబు, విత్తనాల నాగేశ్వరరావు, దేవ లక్ష్మణ్, తుట్టా జమిందార్, దేవ రాము, కొల్లుబోయిన ఏసుబాబు, నాని పల్లి చంటి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - సామర్లకోట : స్థానిక యార్ల గడ్డ అక్కిరాజు మున్సిపల్ హైస్కూల్ నందు గురు వారం ప్రధానోపాధ్యాయిని కె శ్రీదేవి అధ్యక్షతన విద్యార్థినీ, విద్యార్థులకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి ఉష మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ఉండి చైల్డ్ రైట్స్, ఫోక్సో యాక్ట్ మొదలగు వాటిపై అవగాహన కలిగి ఉండాలని అవగాహనకల్పించారు. అనంతరము చైల్డ్ హెల్ప్ లైన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గుడ్ టచ్ బాడ్ టచ్ తెలుసుకుంటూ, ఏదైనా అవసరమైనప్పుడు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ఫోన్ చేసి తెలియజేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఐసిడిఎస్ సూపర్వైజర్స్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఏఎల్‌వి కుమారి, నాగమణి, రాజవరహాలు, భద్రమ్మ, కాంతి ప్రియ, అమ్మాజీ పాల్గొన్నారు.

కోరం లేక మండల పరిషత్ సమావేశం వాయిదా

విశాలాంధ్ర - రామచంద్రపురం : కోరం లేక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు ఎంపీడీవో జే రాంబాబు తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించవలసి ఉండగా మండలంలోని 20 మంది ఎంపీటీసీ సభ్యులకు గాను ఐదుగురు మాత్రమే హాజరయ్యారని అయితే సమావేశం నిర్వహించాలంటే కనీసం ఏడుగురు సభ్యులు హాజరు కావలసి ఉండగా కేవలం ఐదుగురు మాత్రమే హాజరు అవడంతో సమావేశం వాయిదా వేసినట్లు తెలిపారు. సమావేశం తిరిగి ఎప్పుడు నిర్వహించేది త్వరలో వెల్లడిస్తామని ఆయన తెలిపారు.

ఇరువర్గాల ప్రజలతో ఆర్డీవో మల్లిబాబు చర్చలు

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు పట్టణంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం సాయంత్రం మరోసారి ఉద్రిక్త వాతా వరణం నెలకొంది. నాలుగు రోజులుగా గొల్లప్రోలు పట్టణంలో కొత్తపేట ప్రాంతంలో అనుమతులు లేకుండా అన్యమత ప్రచారం జరుగుతోందని ఉద్రిక్తత నెలకొన్న నేపథ్యంలో రెండు చర్చిలను తాత్కాలికంగా నిలుపుదల చేసా మని, కానీ క్రిస్మస్ నెల కావడంతో వారి మనోభా వాలను పరిగణనలోకి తీసుకుని ఇరువర్గాల ప్రజలతో గురువారం సాయంత్రం చర్చలు జరిపినట్లు ఆర్డీవో మల్లిబాబు తెలియజేశారు. దాదాపు ఇరువర్గాల అంగీకారంతో సమస్య పరిష్కారం అయ్యిందని, రేపు మరలా ఇరువర్గాలతో మరోసారి చర్చించి శాంతియుతంగా ఉంచేందుకు కృషి చేస్తామని ఆర్డీవో మల్లిబాబు తెలిపారు. ఇరువర్గాల నుంచి ఎవరూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని, అలా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రామకృష్ణలు సిబ్బంది సహాయంతో ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు చేపట్టారు. కాగా కొత్తపేటలో పోలీసు పికెట్ కొనసాగుతూనే ఉంది.

ఘనంగా అయ్యాజీ వేమా పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - అమలాపురం : బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా పుట్టిన రోజు వేడుకలు రాజోలులో ఆయన నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్, వేమా నివాసానికి వెళ్లి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేసి, శాలువాతో ఘనంగా సత్కరించి, ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకరమెల్లి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ మాలే శ్రీనివాస్ నగేశ్, జిల్లా కార్యదర్శి రమా వర్మ, ఈ బాలస్వామి, సాద్విక్, చిట్టినీడి రంగసాయి, పసుపులేటి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
డా॥ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

డిప్యూటీ ఎంపిడిఓగా రమేష్ బాబు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని (గ్రామ వార్డు సచివాలయానికి ప్రత్యేక) డిప్యూటీ ఎంపిడిఓగా కె రమేష్ బాబు బాధ్యతలు స్వీకరించారు. కోరుకొండ మండలంలోని కోరుకొండ గ్రామ పంచాయతీ గ్రేడ్-1 కార్యదర్శిగా విధులు నిర్వహించిన ఆయన పదోన్నతి నేపథ్యంలో గురువారం రోజున కొత్త పదవిలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిషత్ అభివృద్ధి అధికారి బికెఎస్ఎస్ వెంకటరామన్‌ని మర్యాదపూర్వకంగా కలిసి తన బాధ్యతల స్వీకరణను తెలియ జేశారు. తరువాత మండలం లోని పంచాయతీ కార్యదర్శు లందరూ కొత్తగా నియమి తులైన డిప్యూటీ ఎంపిడిఓ కె రమేష్ బాబుని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆక్రమణ డీ ఫారం భూములు తిరిగి దళితులకు అప్పగించాలి

విశాలాంధ్ర - అల్లవరం : మండలంలోని తుమ్మలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొంతమంది దళితులకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన డి పారం పట్టా భూములు కొంతమంది ఆక్ర మణకు గురిచేశారు. తుమ్మలపల్లి గ్రామంలో కేవీపీస్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మీటింగ్ పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులతో నాయకులు కూలంకసంగా మాట్లా డడం జరిగింది. గ్రామస్తులు చెప్పిన వివరాలు ప్రకారం గతంలో ప్రభుత్వం గ్రామం లోని 12 మందికి 94 సెంట్లు చొప్పున పట్టాలు ఇచ్చామని, తుమ్మలపల్లి గ్రామంలోని దళితులైన యలమంచిలి వెంకన్న (లేటు) చింతా వెర్రియ్య (లేటు) కొమరగిరి పట్టణంలో డి ఫామ్ పట్టా భూములు ఇచ్చారని, ఈ భూములు గుత్తులు సత్యనారాయణ కుమారులు నాగరాజు, దుర్గారావు ఆక్ర మించుకుని అక్రమంగా అనుభ విస్తున్నారని సంఘం బృందానికి గ్రామస్తులు తెలియజేశారు. గతంలో అనేక మార్లు ప్రభు త్వాధికారులకి మొరపెట్టుకున్నామని మా భూములు మాకు తిరిగి ఇప్పించాలని కోరామని, అయినా నేటికీ ప్రభుత్వం మా భూములు అప్పగించడం లేదని వాపో యారు. ఈసందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ 9/77 చట్టం ప్రకారం దళితులు భూములు అన్యాక్రాం తమైతే తిరిగి రెవెన్యూ అధికారులు లబ్ది దారులకి అందించి ఇవ్వాలని చట్టం చెబుతుంది. కానీ కొంతమంది అధికా రులు ఈ చట్టాన్ని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణం వారి భూములు తిరిగి అందిం చాలని మరొకసారి ప్రభుత్వ అధికారులకు విన్నవించి పది రోజు లు కాలం స్పందించకపోతే భూములను సంఘం ఆధ్వర్యంలో ఆక్రమించుకుని పేదలకు అప్పగిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించి తక్షణం భూమిలేని పేదలకు పేదలైన దళి తులకు ఆ భూములను అప్పగించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టి బత్తుల తులసిరావు, వ్యవ సాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వ రరావు, చింతా వీరప్రసాద్, యలమంచిలి రమేష్, బల్ల శ్రీనివాస్, యలమంచిలి మోహన్ రావు, బల్ల నాగరాజు, సురేంద్ర, సూర్య నారాయణ మూర్తి, మాకే లోకేష్, విప్పర్తి వర ప్రసాద్, పొలమూరి శ్రీనివాస్, కుంచే రెడ్డిబాబు, కుంచే సహదేవుడు, కుంచే వర్మ, కుంచే సురేష్, కుంచే రమేష్, కాకర అర్జున్‌రావు పాల్గొన్నారు.

ముగిసిన శ్రీ జగన్మోహిని కేశవ స్వామి పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలం కేంద్రంలోని ర్యాలి గ్రామం లో వెలసియున్న శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి దేవస్థానంలో నిర్వ హించిన పవిత్రోత్సవములు మూడవ (ఆఖరి) రోజు వేడుకలు ఘనంగా జరి గాయి. ఉదయం ప్రారంభమైన కార్యక్రమాలుగా విశ్వక్సేన పూజ, పుణ్యావ చనం, పంచశమోద్ధారణ, శాంతిహోమ మములు, పూర్ణాహుతి, పవిత్రములు సమర్పణ, శాంతి కళ్యాణం, మహాదాశీర్వచనం, నీరాజన మంత్రపుష్పములు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరి గింది. అదే విధంగా పవిత్రోత్సవాల సందర్భంగా ఆలయంలో జరిగిన పవ ళింపు సేవలో పవిత్రములు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలన్ని సమర్పకంగా నిర్వహించబడినట్లు బివి రమణమూర్తి కార్యనిర్వాహణాధికారి, శ్రీనివాస్, దత్తు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. బొమ్మూరు వాస్తవ్యులు మండిగ సాహితి, మండిగ సాహిత్యల జ్ఞాపకార్ధం, కొమ్మిశెట్టి లోవ మాధవి వారు ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి అన్నదాన పథకమునకు రూ.20,232 విరాళంగా సమర్పిం చారు. దాతలకు శ్రీ స్వామి వారి దాతలకు ఆశీర్వచనం చేయించి, స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

విశాలాంధ్ర - పిఠాపురం : నియోజవర్గంలో బైక్ దొంగతనాలకు పాల్ప డు తున్న సొంటిని గంగాధర్‌ను పోలీసుల అరెస్ట్ చేశారు. 63 కేసుల్లో ముద్దా యిగా ఉన్న గంగాధర్‌ను అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో విచారణ అనంతరం మెజిస్ట్రేట్ అపర్ణ ముద్దాయికి 15 కేసులలో ఒక్కొక్క కేసుకి 13 నెలల జైలు శిక్ష, రూ.2000 జరిమానా, మొత్తం 15 కేసులకు 16 సంవ త్సరాల జైలు శిక్ష రూ. 30 వేల జరిమానా విధించారు. మిగిలిన ముద్దాయిలు గణేశుల ఆనందకుమార్, కార్తిక సత్తిబాబు మరియు కురుమల వీరబాబు అని వారికి ఒక్కొక్క కేసుకు 2,000 వేల రూపాయలు జరిమానా చొప్పున జరిమానా విదిస్తూ తీర్పునిచ్చారు.

రామచంద్రపురం నియోజవర్గ రోడ్లకు మహర్దశ

- రోడ్ల నిర్మాణానికి రూ.22.22 కోట్లు మంజూరు

- మంత్రి సుభాష్

విశాలాంధ్ర - రామచంద్రపురం : కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో రామచంద్రపురం నియోజకవర్గం లోని పలు రోడ్లకు మోక్షం కలగనుంది. రామ చంద్రపురం నియోజవర్గంలోని రామచంద్ర పురం, కాజులూరు, కె గంగవరం మండలాల్లోని 13 రోడ్లు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ద్వారా రూ. 22.22 కోట్లు మంజూరు చేస్తూ ఉత్త ర్వులు జారీ చేసింది. నియో జకవర్గ అభివృద్ధి కోసం నిత్యం పరితపిస్తున్న మంత్రి సుభాష్ ఈనిధులు మంజూరులో కృషి చేసి సఫలీకృతు లయ్యారు. గడ చిన 18నెలల కూటమి ప్రభుత్వ హయాంలో సుమారు 150 కోట్ల రూపాయలతో నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం మంజూరైన నిధులతో కాజులూరు మండ లంలో రూ.15.97 కోట్లతో తొమ్మిది రోడ్లు, కె గంగవరం మండలంలో రూ.4.76 కోట్లతో మూడు రోడ్లు, రామచంద్రపు రంలో ఒక రోడ్డు రూ.1.49 కోట్లు వెరసి మొత్తం రూ.22.22 కోట్లు వెచ్చించి రోడ్లు నిర్మిం చనున్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో గుంతల మయంగా, అధ్వానంగా తయారైన రోడ్లను కూటమి ప్రభుత్వం దప దఫాలుగా బాగు చేస్తున్న సంగతి ప్రజ లకు తెలిసిందే. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రోడ్ల నిర్మాణం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచి ఈ నిధులు మంజూరు చేశారు. ఈ రోడ్ల నిర్మాణంతో నియోజక వర్గంలో రోడ్లు దాదాపు కొత్త రూపు సంతరించుకుంటాయని భావిస్తున్నారు. రామచంద్రపురం నియోజవర్గానికి గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.150 కోట్లు నిధులుతో అభివృద్ధి చేయడం మంత్రి సుభాష్ కృషి, పట్టుదలేనని పలు వురు విశ్లేషల కులు చెబుతుండడం గమనార్హం. కాజులూరు మండలంలో పలు రోడ్లు అదేవిధంగా మండలంలో కేఎస్ఎఫ్ (కాకినాడ, నర్సాపురం పెర్రి రోడ్డు) నుంచి వెంకటాయపాలెం టు గణపతి నగరం 2.622 ఎఏ రూ.1.49 కోట్లు. ప్రజల మౌలిక సదుపాయాలైన రోడ్ల నిర్మాణం, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాల కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు వెచ్చిస్తుందని మంత్రి శు భాష్ సందర్భంగా పేర్కొన్నారు.

ఏపిఓల పని తీరుపై సర్పంచులు, ఎంపీటీసీల ఆగ్రహం

విశాలాంధ్ర - అమలాపురం రూరల్ : అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సమావేశంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథ కం అమలులోను, మహిళా శిశు సంక్షేమ పథకాలు అమలు తీరు పై ఆ యా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు మంజూరైన కిచెన్ గార్డెన్‌కు సంబంధించి ఎన్ని గ్రామాల్లో ఏర్పాటు చేశారని బందారులంక గ్రామ సర్పంచ్ పెనుమాల సునీతా ప్రశ్నిం చారు. అదే విధంగా దీనిపై సమగ్ర వివరాలు పొందు పరచాలని ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి ఆదేశించారు. అదే విధంగా సచివాలయ సిబ్బంది బదిలీలపై వెళ్లడంతో ఆయా సచివాలయంలో సిబ్బంది కొరత ఏర్పడిందని దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా తాండవపల్లి నుంచి 216 జాతీయ రహదారిపై వెళ్లే రహదారి అధ్వానంగా మురుగు కాలువలోకి దిగబడిపోవడంతో అటువైపు వెళ్లే విద్యార్థినీ, విద్యా ర్థులు, ప్రజలకు ఇబ్బందిగా మారిందని తాండపల్లి ఎంపీటీసీ సభ్యులు దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా అక్కడ ఏర్పాటు చేసిన మద్యం దుకాణం పక్కన మీద దుకాణాల వల్ల ఇబ్బందికరంగా మారిందని రేవు శ్రీను అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రహదారి నిర్వహణాలపై ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని త్వరలో వీటిని నిర్మాణం చేయడం జరుగుతుందని, టెక్నికల్ ఏఈ మణిదీప్ తెలిపారు. పంచాయతీ పరిధిలో జెఇ లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల పనులకు సంబంధించి ఇబ్బం దులు ఎదురవుతున్నాయని, అదేవిధంగా అసంపూర్తి నిర్మాణంలో ఉన్న సచివాలయాలు, హెల్త్ క్లినిక్‌లు పూర్తి చేయాలని, పలువురు సర్పంచులు, ఎంపీపీ ముందుకు తీసుకు వచ్చారు. దీనిపై ఆయా సచివాలయంలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్‌లకు బాధ్యతలు ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా నిర్మాణం పూర్తి కాని సచివాలయాలు హెల్త్ క్లినిక్ త్వరలో పూర్తి చేస్తామని దీనిపై నివేదిక పంపడం జరిగిందని, టెండర్ ప్రక్రియలో ఉండడం జరిగిందని అసిస్టెంట్ టెక్నికల్ ఇంజనీర్ మణిదీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పందిరి శ్రీహరి గోపాల్, వైస్ ఎంపిపి పొలమూరి బాలకృష్ణ, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో మరియు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే సత్యప్రభ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ఏసు క్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శనీయమని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. మండలంలోని ఒమ్మంగి గ్రామంలో గురు వారం ప్రత్తిపాడు మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కొవ్వొత్తులు పట్టుకుని ఏసు క్రీస్తును కీర్తిస్తూ ప్రార్థనలు చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లా డుతూ జీసస్ ప్రేమా కరుణ దయా గుణాలు ద్వారా ఏదైనా సాధించవచ్చన్నారు. ప్రపంచ శాంతి స్థాపనకు ఆయన సందేశాలు స్ఫూర్తినిస్తాయని, ఇతరులకు సేవ చేయడం ద్వారా దైవ మార్గంలో నడవాలని ప్రోత్సహించారు. అనంతరం ఎమ్మెల్యే సత్యప్రభను, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ యళ్ళ జగదీష్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు జాన్ మాస, ఉపాధ్యక్షులు గుడాల సుందర్రావు, జిల్లా నాయకులు దైవజనులు జి ప్రభాకర్, మాస ఇమ్మానియేలు, బాతు నైజ్ మ్యాన్, వల్లూరి రత్నం, జె జాన్ శామ్యూల్, వి కృపావరం, సిహెచ్ ఆంద్రు, మైలపల్లి విశ్వాసరాజ్, రాము, ఎం చిన్నారావు, కూటమి నాయకులు సత్యంశెట్టి సీతారాం, ఎలుగుల నాని, గోంతిన సురేష్, కొప్పన నాని, సుంకర భవాని పాల్గొన్నారు.

పేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - అమలాపురం రూరల్ : పేద విద్యార్థిని చదువు కొనసాగించేందుకు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు గురువారం ఆర్థిక సాయం అందజేసి ప్రోత్సాహాన్ని అందించారు. అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి గ్రామంకు చెందిన ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థిని జల్లి రమ్య ఝాన్సీ రాణి నర్సింగ్ కళాశాలలో బిఎస్‌సి నర్సింగ్ కోర్సు చదువుతుంది. చదువు కొనసాగించేందుకు రమణారావు రూ.25 వేలు ప్రోత్సాహాన్ని అందించారు. అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో రమ్యకు రూ.25వేలు చెక్కును గుడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుంచే రమణారావు అందజేసి విద్యలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా రమ్య ఆమె తండ్రి వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులు చదువును ప్రోత్సహిస్తున్న గుడ్ సీడ్ ఫౌండే షన్ ఫౌండర్ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు కంచర్ల జాన్సన్, నేరేడు మిల్లి శ్రీను, పరమట రాజేష్, బాలాజీ, గణేష్, విప్పర్తి రమేష్, అంజి, నాని తదితరులు పాల్గొన్నారు.

రోలర్ స్కేటింగ్‌లో బాలికకు మూడు బంగారు పథకాలు

కలెక్టర్ షణ్మోహన్ సగిలి ప్రత్యేక అభినందనలు

విశాలాంధ్ర - కాకినాడ : విశాఖపట్నంలో జరుగు తున్న రోలర్ స్కేటింగ్ జాతీయ స్థాయి పోటీల్లో భాగంగా కాకినాడ ఆశ్రమం పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న ఆకుల కావ్యశ్రీ పలు విభాగాల్లో మూడు బంగారు పత కాలు సాధించింది. ఈ సందర్భంగా బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో ఆకుల కావ్యశ్రీ తన తల్లిదండ్రులతో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిసింది. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పాల్గొన్న ఈ రోలర్ స్కేటింగ్ జాతీయ స్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి మూడు బంగారు పథకాలు సాధిం చడం గొప్ప విశేషమని కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా కావ్యశ్రీని ప్రత్యేకంగా అభినంద నందించారు. ఇదే పట్టుదల, స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కాకినాడకు గుర్తింపు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కావ్యశ్రీకి సూచించారు. కార్యక్రమంలో ఐఎల్‌ఏ అధ్యక్షులు పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం : డా. చప్పిడి



విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ రూరల్ కరప మండలం యండమూరు పంచాయతీ వడ్డిపాలెం గ్రామానికి చెందిన వనుం విమళావతి ఇటీవల కూటమి ప్రభు త్వం నియమించిన ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా నియమితులు అయిన సందర్భంగా ఈ పదవి రావడానికి సహాయపడిన రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డా చప్పిడి వెంకటేశ్వరరావు ను కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా డా చప్పిడి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తను గుర్తిస్తుందని ఒక క్రమశిక్షణ కలిగిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని, అలాగే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీ వ్యవస్థను ఇంకా అభివృద్ధి చేసే దిశగా ఇంకా ఎన్నో మంచి మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు పంతం నానాజీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపునిస్తూ పాలన సాగిస్తున్నారని, అందులో భాగంగా ఆత్మ కమిటీని నియమించి చైర్మన్‌గా గొల్లపల్లి చంద్రశేఖర్‌ను నియమించి 21 మంది డైరెక్టర్లను కూడా నియమించారని, ఈ డైరెక్టర్లలో యండమూరు పంచాయతీ, వడ్డిపాలెం గ్రామానికి చెందిన వనుం విమలావతిని డైరెక్టర్‌గా నియమించారని, అన్నారు. వ్యవసాయంలో నూతన పద్ధతులను, ఆఖ్వారంగంలో నూతన పద్ధతులను ఇలా అనేక వ్యవసాయ అనుబంధ సంస్థలకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలలో ఆత్మ కమిటీ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ మద్దా వికాష్, అలయన్స్ క్లబ్స్ సౌత్ మల్టీపుల్ ట్రెజరర్ వనుం శ్రీనివాస్ వనుం ఏడుకొండలు, కురుపూడి విజయతార, వనుం ఉపేంద్రనాథ్, వనుం అనంత రాజ్యలక్ష్మి, మేడిశెట్టి పాండురంగ, గుబ్బల వీరబాబు, పిల్లి లోవరాజు, పాలిక చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మిత్రునికి నివాళిగా రక్తదానం

విశాలాంధ్ర - పెద్దాపురం : అనారోగ్యంతో మృతి చెందిన తన మిత్రునికి నివాళిగా స్నేహితులందరూ కలిసి రక్తదాన శిబి రం ఏర్పాటు చేసారు. పెద్దాపురంలో వరాహలయ్య పేటకు చెం దిన జామి ఆనంద్ (23) అనారోగ్యంతో డిసెంబర్ 1వ తేదీన మృతి చెందారు. తన మిత్రునికి రక్తం అవసరం అయినపుడల్లా బ్లడ్ బ్యాంకు నుండి రక్తం తీసుకొని ఎక్కించేవారు. మిత్రునికి సంతాపం తెలుపుతూ సంస్మరణ కార్యక్రమం సందర్భంగా 29 మంది రక్త దానం చేసి, కాకినాడ రెడ్ క్రాస్ వారికీ రక్తాన్ని అందిం చారు. రక్తదానం చేసిన వారికీ జామి ఆనంద్ అన్నయ్య కార్తీక్, తాతయ్య అప్పారావు, తల్లి దేవి కృతజ్ఞతలు తెలిపారు.

పర్యావరణం బాధ్యత అందరిది

విశాలాంధ్ర - ఉండి : పర్యావరణ బాధ్యత అందరిది అని ఉండి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ గాదిరాజు రంగరాజు అన్నారు. ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉండి హైస్కూల్లో మొక్కలు నాటే కార్యక్రమం గురువారం నిర్వహించారు. వృక్షో రక్షిత రక్షితః అనే నానుడి ఉందన్నారు. స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు వై. రామలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులంతా తలో మొక్క నాటాలి అన్నారు. నాటిన మొక్కలను విద్యార్థులకు దత్తత ఇచ్చారు. క్లబ్ కార్యదర్శి పెన్మెత్స రంగప్రసాదరాజు,సెకండ్ వైస్ ప్రసిడెంట్ ముదునూరి శివరామరాజు, డిసి మెంబర్ కన్నెగంటి రూత్ కళ, దాతలు వైస్ ప్రెసిడెంట్ ద్వారంపూడి నారాయణ రెడ్డి,పాస్ట్ ప్రెసిడెంట్ సత్తి బ్రహ్మారెడ్డి,లయన్ గొట్టుముక్కల రాము, టీచర్లు మధుసూదనరావు, శ్రీనివాసరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్.ఎస్.ఎస్. ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర -పాలకోడేరు :భీమవరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పెన్నాడ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా గురువారం ఆంధ్ర హాస్పిటల్స్ విజయవాడ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో కంటి, దంత, వినికిడి, గుండెకు సంబంధించిన పరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసరమైన రోగులకు ఉచితంగా వైద్య సలహాలను అందచేశారు. సుమారు 100 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఏ బి ఎస్ ఆర్ మనోహర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే సురేష్, డీన్ డాక్టర్ కురెళ్ల భాస్కరరావు, వైస్ ప్రిన్సిపల్ ఎస్.మురళీకృష్ణ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

గొల్లవానితిప్పలో మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర -భీమవరం: గొల్లవానితిప్ప గ్రామంలో డిఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు ఏలూరుకు చెందిన ఆశ్రమం మెడికల్ కళాశాల సహకారంతో మెగా వైద్య శిభిరం నిర్వహించారు. జనరల్ మెడిసిన్, గైనకాలజీ, చెవి గొంతు ముక్కు, ఆర్థోపెడిక్స్ తదితర విభాగాల్లో వైద్యులు తమ బృందంతో వైద్య సేవలను అందించి అవసరమైన వారికి మందులను అందచేశారు. తొలుత కళాశాల ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు వైద్య శిబిరాన్ని ప్రారంభించి ఆశ్రమం వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చిల్లే వేంకటేశ్వర్లు, పోకల కిషోర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.ప్రవీణ్, వాలంటీర్లు పాల్గొన్నారు.

శ్మశానం సమస్య పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - పోడూరు: మాల మహానాడు సమావేశం గురువారం అడవిపాలెం గ్రామంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అడవిపాలెంలో స్మశాన వాటిక సమస్యపై గ్రామస్తులతో మాట్లాడారు. త్వరలో ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి స్మశాన వాటిక సమస్య తొలగేవిధంగా చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి మండల అధ్యక్షులుగా బుంగ జయరాజును నియమించారు. జిల్లా అధ్యక్షులు గుండె నగేష్ బాబు, జిల్లా కార్యదర్శి నల్లి జయరాజు, మోకా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం: స్థానిక సవిత్రుపేట తణుకు రోడ్లో ఓంశాంతి బిల్డింగ్ పక్కన సందులో గురువారం కుదుంబ శివ ఇల్లు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలి దగ్ధమై నిరాశ్రయులు అయ్యారు.. వెంటనే స్పందించిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నిత్యావసర వస్తువులు, దుప్పట్లు కుదుంబ శివ కుటుంబానికి అందజేశారు.. మానవతా అధ్యక్షులు జినపనేని రాజేంద్రకుమార్ మాట్లాడుతూ ఈ కుటుంబానికి తాడేపల్లిగూడెం లో ఉన్న వివిధ సంస్థల వారు కూడా తమ వంతు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షులు జినపనేని రాజేంద్ర కుమార్, ట్రజరర్ ఎర్ర ఆంజనేయులు, సెక్రటరీ మిరియాల కిషోర్, యెగ్గిన శరత్ బాబు, బురిడి సతీష్, జక్కిలింకి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ లక్ష్మీరమణి దంపతులకు ఘన సత్కారం

విశాలాంధ్ర- ద్వారకాతిరుమల: ద్వారకా తిరుమల నుంచి సింహాచలం పాదయాత్రను పూర్తి చేసుకున్నందుకు ద్వారకాతిరుమల మాజీ జడ్పిటిసి సభ్యురాలు మొగతడకల లక్ష్మీ రమణి దంపతులను గురువారం గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయినందుకు గత నెల. 27న సుమారు,350 కిలోమీటర్లు ద్వారకాతిరుమల నుంచి పాదయాత్ర ప్రారంభించి ఈనెల.9 న కాలినడకన సింహాచలం చేరుకుని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఆమె పాదయాత్ర నుంచి తిరిగి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికి లక్ష్మీ రమణి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మొగతడకల ఓం ప్రకాష్ చౌదరి, పాకనాటి శేషుబాబు, మొయ్య శివకుమార్, బొండాడ సత్తిబాబు, రాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

విశాలాంధ్ర - నరసాపురం : చిన్నారులు, బాలింతలకు మెరుగైన సేవలు అందించడానికి ట్యాబ్లు దోహదపడతాయని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. మొగల్తూరులో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ట్యాబ్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా 201 మంది అంగన్వాడీ టీచర్లకు ట్యాబ్ లు అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పేస్ టెక్నాలజీలో ఎదగాలి

షార్ రిటైర్డు అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ వి.శేషగిరిరావు

విశాలాంధ్ర -భీమవరం: స్పేస్ టెక్నాలజీలో ఏపీ నెంబర్ వన్ కావాలనే ఉద్దేశంతోనే ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్నాలజీ అకాడమీ అమరావతిలో ఏర్పాటయిందని షార్ రిటైర్డు అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ వి.శేషగిరిరావు పేర్కొన్నారు. ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్నాలజీ అకాడమీ అమరావతి, ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, అకాడమీ ఫర్ సైన్స్ టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అడ్వాన్సింగ్ స్పేస్ సైన్స్ అండ్ సొసైటీ అనే అంశంపై వర్క్ షాప్ గురువారం సివిల్ ఇంజనీరింగ్ సెమినార్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శేషగిరిరావు మాట్లాడుతూ ప్రస్తుతం స్పేస్ ఎకానమీలో మన వాటా రెండు శాతం మాత్రమే ఉందని దీనిని రానున్న కాలంలో 10 శాతానికి పెంచాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. స్పేస్ టెక్నాలజీ లో సివిల్ ఇంజనీరింగ్ పాత్ర కూడా ఎంతో ఉందన్నారు. స్పేస్ లో నిర్మాణాలు జరిగే అవకాశం వచ్చినప్పుడు అక్కడ కట్టడాలు ఏ విధంగా చేయాలనే దానిపై కూడా అధ్యయనం చేయాల్సింది ఆవశ్యకత ఉందని చెప్పారు. రిమోట్ సెన్సింగ్ ప్రాధాన్యతను వివరిస్తూ దీనిద్వారా కోస్టల్ ఎరోజన్ చాలెంజ్ని అధిగమించటం, భూమిని పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చేయటం వంటి అంశాలను కూడా అధ్యయనం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఇస్రో పూర్వపు డిప్యూటీ డైరెక్టర్ కె.వి రమణ, కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు,సివిల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ జి. బాల, ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ టి.వంశీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రక్తదాత ప్రాణదాతతో సమానం

ఏపీ నిట్లో ఘనంగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం :ప్రతి రక్తదాత ప్రాణదాతతో సమానమని పలువురు వక్తలు సూచించారు. ఏపీ నిట్, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు, లయన్స్ క్లబ్ తాడేపల్లిగూడెం సంయుక్త ఆధ్వర్యంలో సంస్థ ప్రాంగణంలోని రవీంద్ర కళాభారతి ఆడిటోరియంలో గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి రవి కిరణ్ శాస్త్రి,, డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ డాక్టర్ వి.సందీప్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ప్రతి రక్తపు బొట్టు ఆయువు పట్టువంటిదని తెలిపారు. తల్లి జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తారని చెప్పారు. సరైన సమయానికి రక్తం అందక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి విద్యార్థులు రక్తదానం చేసి నిండు ప్రాణాలను కాపాడటంతోపాటు వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని సూచించారు. రక్తదానం చేస్తే నిరసించిపోతారనే అపోహ కొంతమందిలో ఉందని ఆరోగ్యంగా ఉన్నవారు ఎన్ని సార్లు అయినా రక్తదానం చేయవచ్చని చెప్పారు. విద్యార్థులు ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వివరించారు. ఆచార్యులు డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ రాజేశ్వరరెడ్డి, డాక్టర్ సంతోష్ కుమార్ రక్తదానం చేసి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. ఏలూరు, తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రులకు చెందిన వైద్యులు రమ్యశృతి, సోనియా మోహన్ ఆధ్వర్యంలో సిబ్బంది విద్యార్థుల నుంచి రక్తాన్ని సేకరించారు. రక్తదానం చేసిన విద్యార్థులకు హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ అధికారులు పండ్లు, గిఫ్ట్, లయన్స్ క్లబ్ సభ్యులు ఫ్రూటీలు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. సంస్థలోని భవిష్య భారత క్లబ్, టాస్క్ ఫోర్స్ క్లబ్ సభ్యులు ఆర్గనైజేషన్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అసోసియేట్ డీన్ రాజేశ్వర రెడ్డి కోఆర్డినేటర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ అధికారులు సుబ్రహ్మణ్యం, శివ సాయిరామకృష్ణ, ఆదిత్య,లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మానవత్వం కన్నా గొప్ప గుణం లేదు

ఆపదలో ఉన్న బాధితుడికి జై భీమ్ యువసేన ఫౌండేషన్ సహాయం

విశాలాంధ్ర - పాలకొల్లు: జై భీమ్ యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెల క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా.. డిసెంబర్ నెల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మానవతా సేవలో భాగంగా రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న వ్యక్తికి వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పశ్చిమ గోదావరి జిల్లా, ఆచంట మండలం, వల్లూరు పంచాయతీ శివారున, చిల్లేవారి పాలెం గ్రామానికి చెందిన గుండె నరేంద్ర (19) అనే ఐటిఐ స్టూడెంట్, దురదృష్టవశాత్తు తీవ్రమైన రోడ్డు ప్రమాదానికి గురై, మెదడుకు, శరీరానికి గాయాలతో రాజమండ్రి బొల్లినేని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. కోమాలో ఉండి, సుమారు నెలరోజులు హాస్పిటల్లో చికిత్స పొందుతూ, సుమారు రూ.5 లక్షలకు పైగా ఖర్చు పెట్టి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. జై భీమ్ యువసేన ఫౌండేషన్ కు ఈ విషయం తెలిసి, సహాయం కోరిన వెంటనే.. క్లిష్ట సమయంలో మానవతా దృక్పథంతో అత్యవసర చికిత్స పొందుతున్న నరేంద్ర కు, స్పాన్సర్ల విరామంతో కలిసి రూ. 44,000 నగదును, సహాయంగా అందించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, మదర్ తెరిస్సా జాతీయ సేవా అవార్డు గ్రహీత గెద్దం సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ మానవత్వం కన్నా గొప్ప గుణం లేదన్నారు. నరేంద్ర వంటి పేద కుటుంబాలకు చేయూతనివ్వడం ఫౌండేషన్ తన బాధ్యతగా భావిస్తుందన్నారు. మానవతవాది, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జై భీమ్ యువసేన ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు రాయపూడి భవాని శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ "సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయన్నారు. డాక్టర్ సామ్యూల్ పుల్లారావు మాట్లాడుతూ పేదల కష్టాన్ని గుర్తించి సమయానికి చేయూతనివ్వడం చిన్న విషయం కాదని అది చాలా గొప్ప విషయం అని అన్నారు. డాక్టర్ గుబ్బల జయరాజు , వడ్డీ నరేష్, బుడితి ప్రవీణ్, తాడి రత్నం రాజు, చిల్లె పుష్పరాజ్, కొక్కిరి సురేష్, మానుకొండ దిలీప్, బొంతు ప్రసాద్, ఏనుగుపల్లి శేఖర్, చిల్లే మణికుమారి, కోక్కిరి దుర్గాదేవి, జై భీమ్ యువసేన ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పనిచేసే వారికి గుర్తింపు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని టీడీపీ సీనియర్ నాయకులు గెడ రామయ్య అన్నారు. దిప్పకాయల పాడులో గ్రామంలో ఏపీ ఎస్టీ కమిషన్ డైరెక్టర్ కాకి లక్ష్మి ని ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాకి లక్ష్మీ మాట్లాడుతూ పార్టీకి తన సేవలను గుర్తించి రాజ్యాంగబద్ధమైన పదవిని అప్పగించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన హక్కుల పరిరక్షణకోసం పాటుపడతానని చెప్పారు. తనను సన్మానించిన నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ అలీషా,సిద్ధు తదితరులు పాల్గొన్నారు

అర్ధవరంలో 305 మందికి మలేరియా రక్త పరీక్షలు

విశాలాంధ్ర - గణపవరం: జాతీయ ఫైలేరియ నివారణ(బోధకాలు) కార్యక్రమవంలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ జి. గీతాబాయ్ మలేరియ అధికారి డాక్టర్ ఎన్. క్రాంతి కుమార్ ఆదేశాల మేరకు గురువారం గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోనీ అర్ధవరం గ్రామంలో సెంటినెల్ సర్వే 305 మందికి రక్త పూతలను మరియు గణపవరం 2 పరిధిలో రాండమ్ సర్వే 300 రక్తపు పూతలను రాత్రి సమయంలో రక్త పూతలు తీశారు. ఈ రక్తపోతల యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఫైలేరియా వ్యాధిని రోగులలో ముందుగా గుర్తించి నివారణకు తగు చర్యలు తీసుకొనుటకు ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో జరుగుతున్నదని వైద్యాధికారి డాక్టర్ పల్లికొండ కిరణ్మయి, డాక్టర్ కమతం ఓంకార్ నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జాలాది విల్సన్ బాబు, జి. కృష్ణం రాజు, యోహాను, తదితర వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉచితంగా గర్భకోశ వ్యాధుల నివారణ, లేగదూడల అందాల పోటీలు

విశాలాంధ్ర-వీరవాసరం: శీతాకాలంలో తరచూ చూడు కట్టని పశువులకు ఉచితంగా చికిత్స అందించడం జరుగు తుందని జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఆర్ కోటలింగరాజు అన్నారు. గురువారం కొణితివాడ వెటర్నరీ పశువుల ఆసుపత్రి వద్ద రాష్ట్ర గోకుల్ మిషన్ క్యాంపులో కేంద్ర, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా చూడు కట్టని పశువులకు గర్భస్థ పరీక్షలు, లేగ దూడల అందాల పోటీలు వెటర్నరీ వైద్యాధికారిణి జి వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులు దీర్ఘకాలికంగా చూడు కట్టని, గర్భవాతంతో బాధపడే పశువులకు ఉచితంగా చికిత్స అందించడం జరుగు తుందని తెలిపారు. అదేవిధంగా లేగ దూడల పోషణ సౌకర్యం, ఎదుగుదల ఉన్న దూడలకు అందాల పోటీలు నిర్వహించి గెలుపొందిన యజమానికి బహుమతులు ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతుంద న్నారు. వెటర్నరీ అధికారిణి బి.వరలక్ష్మి మాట్లాడుతూ 40 పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి యాజమాన్యానికి మందులు పంపిణీ చేసినట్టు తెలిపారు. అదేవిధంగా 15 పశువులకు చూడి నిర్ధారణ చేసినట్టు తెలిపారు. లేగ దూడల ప్రదర్శనలో మొదటి బహుమతి నాగరాజు నర్సింహరాజు, రెండో బహుమతి వాడపల్లి సుబ్బరాజు,మూడో బహుమతి యరకరాజు సత్య హరిహరరాజు (హరిబాబు)లు గెలుచుకున్నారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎల్.కె.సుధాకర్, భీమవరం పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జావన్ హుస్సేన్, పెనుమంట్ర వెటర్నరీ డాక్టర్ జి.రవికాంత్, మత్స్యపురి వెటర్నరీ వైద్యాధికారిణి లలిత, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ యరకరాజు సత్య హరిహరరాజు(హరిబాబు), ఉప సర్పంచ్ నాగరాజు వెంకట శ్రీనివాసరాజు, వార్డు సభ్యులు బీసెట్టి కోటేశ్వరరావు, కూటమి నాయకులు ముదునూరి ప్రసాదరాజు, యరకరాజు గోపాల కృష్ణంరాజు, పశు యాజమాన్యం, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ బీసీ నేత తల్లికి క్యాన్సర్... ఆదుకోండి

విశాలాంధ్ర - చాట్రాయి: తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా విభాగం మండల అధ్యక్షులు, నిరుపేద కుటుంబానికి చెందిన బలహీన వర్గానికి చెందిన ఎలుక వెంకటేశ్వరరావు తల్లి అంజమ్మ క్యాన్సర్ వ్యాధితో బాధపడు తున్నారు. మండల కేంద్రమైన చాట్రాయి గొల్లగూడెంకు చెందిన 70 ఏళ్ల వయసున్న వయోవృద్ధు రాలు అంజమ్మ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ విజయవాడలోని కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కొడుకు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చికిత్సకోసం ప్రతిరోజు వేలాది రూపాయల ఖర్చు అవుతున్నాయని మానవతా దృక్పథంతో తమ తల్లి వైద్య ఖర్చుల కోసం సహాయ సహకారాలు అందించాలని కోరారు. 9989440084 నెంబర్‌కు సాయమందించాలని కోరారు.

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను జయప్రదం చేయండి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: ఇంధనాన్ని పొదుపు చేసి భావితరాలకు వనరులను కాపాడాలని, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా గురువారం కలెక్టర్ తన ఛాంబర్లో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి చేతుల మీదుగా జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు-2025 గోడ పత్రికను విద్యుత్ శాఖ ఇంజనీర్లతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 14 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు బి ఇ ఇ వారి సౌజన్యంతో జరగనున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు మహెూద్యమంగా నిర్వహించాలన్నారు. ప్రజల్లో ఇంధన పరిరక్షణ ఆవశ్యకత పై అవగాహన కల్పించాలని అన్నారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అంతట పట్టణ, గ్రామాలలో ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు. ఇంధనాన్ని పొదుపు చేసి భావితరాలకు వనరులను కాపాడాలన్నారు. విద్యుత్ వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.ఈ సందర్భంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారి పి.ఉషారాణి, విద్యుత్ శాఖ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

13న ఉమ్మడి పశ్చిమలో జాతీయ లోక్ అదాలత్

జిల్లా జడ్జి శ్రీదేవి వెల్లడి

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి చెప్పారు. గురువారం సాయంత్రం ఏలూరులోని జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్జి శ్రీదేవి మాట్లాడారు. ఉమ్మడి పశ్చిమ నిర్వహించే ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ యోగ్యమైన క్రిమినల్ కేసులు, సివిల్ తగాదాలు, కుటుంబ వివాదాల కేసులు, వాహన ప్రమాద బీమా కేసులు, బ్యాంకు లావాదేవీలు తదితర కేసులను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ప్రతి రోజు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో ప్రీ లోక్ అధాలత్ సిటింగ్స్ నిర్వహిస్తున్నామని, రాజీ యోగ్యమైన కేసులలో మధ్యవర్తిత్వం ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించి కేసుల పరిష్కారానికి కృషి జరుగుతుందన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 13,800 కేసులను రాజీ యోగ్యమైనవిగా గుర్తించినట్టు తెలిపారు. 33 బెంచీలను ఏర్పాటు చేసి కక్షిదారులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. అందువల్ల కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని కేసులు పరిష్కరించుకోవాలని జిల్లా జడ్జి శ్రీదేవి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా బయోమెట్రిక్ వెయ్యాలి : ఎంపీడీవో

విశాలాంధ్ర - గణపవరం: సచివాలయం సిబ్బంది అందరూ ఇవ్వబడిన టైమ్ లైన్ ప్రకారం హాజరు నమోదు చేయాలని ఇన్ టైమ్ అవుట్ టైమ్ నమోదు తప్పనిసరిగా చేయాలని గణపవరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్ బేబీ శ్రీలక్ష్మి గురువారం అన్నారు.ఎఫ్ ఆర్ ఎస్ లో వేసిన, జి ఎస్ డబ్ల్యూ ఎస్ హాజర్ (అటెండెన్స్) అన్ని గ్రేడ్స్ వారూ బయోమెట్రిక్ నమోదు చేయాల్సిందేనని జి ఎస్ డబ్ల్యూ ఎస్ డైరెక్టర్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు డి డి ఓలు పంచాయతీ సెక్రటరీలు (గ్రేడ్ వన్ టూ త్రీ) వీఆర్వోలు గ్రేడ్ వన్ టూ త్రీ అయినప్పటికీ ఎవరికీ మినహాయింపు లేదని ఆమె అన్నారు. బయోమెట్రిక్ నమోదు చేయని వారికి వచ్చే సోమవారం నుండి సిఎల్ సెలవు నమోదు డిఫాల్ట్ గా నమోదు చేయబడుతుందని ఇన్ టైం అవుట్ టైం ఖచ్చితంగా వేయవలసిందేనని ఈ ప్రతిపాదనలు అమలు లోకి వచ్చాయని తెలిపారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ

విశాలాంధ్ర- ముదినేపల్లి: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారా యణ అన్నారు. ముదినేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీడీవో వై.రామ కృష్ణతో కలిసి సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. రోగులకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండకుండా సమయపాలన పాటించాలన్నారు. అభివృద్ధి కమిటీ సమావేశములు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. భవనానికి మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సుబ్బారావు, పి హెచ్ సి వైద్య అధికారి శాంతి ప్రియ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నాటు సారా వృత్తిని మారిన కుటుంబాలకు రుణాలు మంజూరు

ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ బి. శ్రీలత

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం: నాటుసారా వృత్తిని మానిన కుటుంబాలకు రుణాల మంజూరుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు జంగారెడ్డిగూడెం,పోలవరం ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ల సమన్వయంగా "నవోదయం 2.0లో భాగంగా 'మార్పు' కార్యక్రమం జంగారెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ బి. శ్రీలత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం గతంలో నాటుసారా తయారీ,విక్రయం,రవాణా వంటి అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నమైనప్పటికీ,ప్రస్తుతం ఆ వృత్తిని పూర్తిగా మానుకొని చట్టబద్ధ జీవన విధానాన్ని అవలంబిస్తున్న కుటుంబాలకు పునరావాసం, ఆర్థిక స్థిరత్వం,ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని,ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారులు తమ అవసరాలు,ప్రతిపాదిత ఉపాధి కార్యక్రమాలకు సంబంధించిన అర్జీలు సమర్పించవచ్చునని వాటిని పరిశీలించి, అర్హులైన వారికి రుణాలు మంజూరు చేసి, స్వయం ఉపాధికి మార్గదర్శకాలు, అవసరమైన శిక్షణ, బ్యాంకింగ్ సదుపాయాలు అందించనున్నట్లు ఆమె తెలిపారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కె.వి.ఎస్. ప్రభుకుమార్, మాట్లాడుతూ "నాటుసారాయి వృత్తిని వీడి, సమాజంలో నిలదొక్కుకోవాలనే సంకల్పంతో ముందుకు వస్తున్న పౌరులకు ప్రభుత్వం అందిస్తున్న 'మార్పు' కార్యక్రమం గొప్ప సహాయాన్ని అందిస్తోందన్నారు. ఇది వారి ఆదాయాన్ని పెంచి, కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎక్సైజ్ ఆఫీసర్ బి.ఆవులయ్య, అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. పాండురంగారావు, జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనుబాబు, పోలవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె. వీరబ్రహ్మం, కైకలూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ షేక్ రమేష్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ బిఆర్ శ్రీనివాసులు, గౌరీ వరలక్ష్మి, యానిమల్ హస్బెండరీ అధికారులు, అగ్రికల్చరల్ హార్టికల్చరల్ అధికారులు జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం, ఏపీఎంలు, రామారావు, పద్మావతి జేమ్స్ ఝాన్సీ, భానుమతి తదితరులు పాల్గొన్నారు.